# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ | పేజీలు : 8 | సంపుటి : 13 - సంచిక 170 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | గురువారం 31- 10 - 2024 | వెల-2


దీపావళి శుభాకాంక్షలు చెప్పిన పవన్ కల్యాణ్



7లో





గిన్నీస్ రికార్డు లక్ష్యంగా 25 లక్షల మట్టి ప్రమిదల్లో దీపాలు ఏర్పాటు

ప్రదర్శనలు నిర్వహించిన ఆరు దేశాలకు చెందిన కళాకారులు


ప్రాణప్రతిష్ఠ తర్వాత ఇదే తొలి దీపోత్సవం

-మిగతా2లో

## 25 లక్షల పైగా దీపాలతో గిన్నిస్ రికార్డు

లక్నో పల్లె వెలుగు న్యూస్

బాలరాముడు కొలువైన అయోధ్యలో దీపావళి సంబరాలు కన్నులపండువగా మొదలయ్యాయి. సరయూ నదీ తీరంలో ఎనిమిదేళ్లుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న 'దీపోత్సవం' ఈసారి మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. అయోధ్యలో భవ్య రామాలయం నిర్మాణం జరిగిన తర్వాత జరిగిన తొలి దీపోత్సవం ఇదే కావడంతో అయోధ్య నగరం దీపకాంతులతో మెరిసిపోయింది. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'దీపోత్సవ్'ను ప్రారంభించగా, భక్తులు ఏకకాలంలో 25 లక్షలకుపైగా దీపాలు వెలిగించి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. సరయూ నది ఘాట్‌లో 1,100 మంది హారతులు ఇవ్వడం ద్వారా మరో సరికొత్త రికార్డు కూడా సిద్ధమైంది.



# అయోధ్యలో కన్నుల పండువగా దీపోత్సవం

## 'దీపం-2' పథకానికి రూ.2,684 కోట్లు మంజూరు చేసిన ఏపీ ప్రభుత్వం

దీపావళి కానుకగా అమల్లోకి సూపర్ సిక్స్ ఉచిత సిలిండర్ల పథకం

మొదటి విడతకు అయ్యే ఖర్చు రూ.894 కోట్ల మొత్తాన్ని పెట్రోలియం సంస్థలకు అందజేసిన సీఎం చంద్రబాబు

నిన్నటి నుంచి అమల్లోకి దీపం -2 పథకం

1వ తేదిన శ్రీకాకుళంలో పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం




దీపం-2 పథకానికి

సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. దీపం-2 పథకానికి రాష్ట్రం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్-6 హామీల్లో భాగంగా ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గ్యాస్ సరఫరా చేసే పెట్రోలియం సంస్థలకు అందజేశారు.

బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాక్ లో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందజేశారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అయ్యే రూ. 2,684 కోట్ల ఖర్చుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా ప్రభుత్వం పెట్రోలియం సంస్థలకు చెక్కు అందజేసింది.

-మిగతా2లో


టీటీడీ పాలకమండలి చైర్మన్ గా బీఆర్ నాయుడు

తెలంగాణ నుండి ఐదుగురికి అవకాశం

కర్నాటక నుంచి ముగ్గురికి అవకాశం

తమిళనాడు నుంచి ఇద్దరికి అవకాశం

మొత్తం 24 మంది సభ్యులతో పాలకమండలి నియామకం జీవో విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం



-మిగతా2లో

## టీటీడీ బోర్డు చైర్మన్‌గా బీఆర్ నాయుడు..



టీటీడీ బోర్డు సభ్యులు..

- జ్యోతుల నెహ్రూ
- వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
- ఎంఎస్ రాజు
- పనబాక లక్ష్మి
- నర్సిరెడ్డిజి
- సాంబశివరావు
- సదాశివరావు నన్నపనేని
- కృష్ణమూర్తిజి
- కోటేశ్వరరావుజి
- మల్లెల రాజశేఖర్ గౌడ్
- జంగా కృష్ణమూర్తి
- ఆర్ ఎన్ దర్శన్
- జస్టిస్ హెచ్ ఎల్ దత్
- శాంతారాం
- పి.రామ్మూర్తి
- సురభ్ హెచ్ బోరా
- తమ్మిశెట్టి జానకీదేవి
- బూనుగునూరు మహేందర్ రెడ్డి
- అనుగోలు రంగశ్రీ
- బూరగపు ఆనంద్ సాయి
- సుచిత్ర ఎల్లా
- నరేశ్ కుమార్
- డా.ఆదిత్ దేశాయ్

## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు... కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో రేవంత్ రెడ్డి

నవంబర్‌లో మహారాష్ట్ర, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు

స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసిన కాంగ్రెస్

జాబితాలో ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ పేర్లు



2లో

## చంద్రబాబును కలిసిన యోగా గురువు బాబా రామ్‌దేవ్

అమరావతిలో చంద్రబాబును కలిసిన రామ్‌దేవ్

ఏపీలో వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటుపై చర్చ

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, విద్యా రంగాల్లో పెట్టుబడులపై చర్చించినట్లు సీఎం వెల్లడి




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ కలిశారు. అమరావతిలో ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఏపీలో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, విద్యా రంగాల్లో పెట్టుబడులపై వారి మధ్య చర్చ జరిగింది. బాబా రామ్‌దేవ్‌తో భేటీకి సంబంధించి చంద్రబాబు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటుతో పాటు వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, విద్యా రంగాల్లో పెట్టుబడులపై చర్చించినట్లు పేర్కొన్నారు.

## విచారణలో పోలీసులు అడిగిన వాటికి సమాధానం చెప్పా: రాజ్ పాకాల


2లో

పోలీసుల విచారణకు సహకరించానన్న రాజ్ పాకాల

మా ఇంట్లో పార్టీ చేసుకున్నామన్న కేటీఆర్ బావమరిది

పోలీసుల వైఖరి వల్ల తమ కుటుంబం చాలా డిస్టర్బ్ అయిందన్న రాజ్ పాకాల

తాను పోలీసుల విచారణకు సహకరించానని... అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల వెల్లడించాడు. జన్వాడ ఫాంహౌస్‌లో జరిగిన పార్టీకి సంబంధించి మోకిల పోలీసులు ఆయనను ప్రశ్నించారు.




## రాజధాని అమరావతి, డిజైన్లపై మంత్రి నారాయణ ప్రకటన

అమరావతి డిజైన్లలో ఎలాంటి మార్పు ఉండదన్న మంత్రి

రాజధాని నిర్మాణంలో ఏఐ టెక్నాలజీ ఉపయోగిస్తామని వెల్లడి

పాత టెండర్ల గడువు ముగిసినందున కొత్త టెండర్లు పిలుస్తామన్న మంత్రి

2లో




## ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్ రాత పరీక్ష షెడ్యూల్ విడుదల




ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-2 మెయిన్స్ రాత పరీక్ష షెడ్యూల్‌ను విడుదల చేసింది. 2025 జనవరి 5న 13 ఉమ్మడి జిల్లాల్లో గ్రూప్-2 మెయిన్స్ రాత పరీక్షను రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన చేసింది. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా దాదాపు లక్ష మంది ఈ పరీక్షను రాసే అవకాశం ఉంది. ఏపీలో డీఎస్సీతో పాటు ఎస్ఎస్సీ, ఇంటర్ బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని గ్రూప్-2 మెయిన్స్ రాత పరీక్ష తేదీని ఖరారు చేశారు. అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం కమిషన్ వెబ్‌సైట్ చూడొచ్చు. మరోవైపు ఏపీ ప్రభుత్వం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను త్వంలో జారీ చేయాలని నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఏపీలో 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. అలాగే, ఏపీ టెట్ జులై 2024 ఫైనల్ కీను ఇవాళ విడుదల చేశారు. నవంబర్ 2న ఫలితాలను ప్రకటిస్తారు.

## 'దీపం-2' పథకానికి రూ.2,684 కోట్లు మంజూరు చేసిన ఏపీ ప్రభుత్వం

రూ.2,684 కోట్ల మంజూరుకు అంగీకారం తెలుపుతూ, మొదటి విడతకు ఖర్చు అయ్యే రూ.894 కోట్లు పెట్రోలియం సంస్థలకు అందించింది. దీపం-2 పథకంలో భాగంగా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ప్రభుత్వం పేద ప్రజలకు అందించనుంది. ఏడాదికి మూడు విడతల్లో ప్రభుత్వం మూడు గ్యాస్ సిలిండర్లకు అయ్యే ఖర్చు సొమ్మును విడుదల చేయనుంది. 29వ తేదీ నుంచి ప్రభుత్వం ఈ పథకం కింద గ్యాస్ బుక్ చేసుకునే అవకాశాన్నిలబ్దిదారులకు కల్పించింది.

గ్యాస్ సిలిండర్ అందిన 48 గంటల్లో లబ్ధిదారులు సిలిండర్ కు వెచ్చించిన సొమ్ము వారి ఖాతాలో జమ కానుంది. కేంద్రం ఇచ్చే రూ. 25ల రాయితీ పోను మిగిలిన రూ.876లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకం అమలుకు ప్రతియేటా రూ. 2,684 కోట్లు ప్రభుత్వంపై ఆర్థిక భారం పడనుంది. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు తెనాలి నుంచి వచ్చిన దీపం పథకం లబ్దిదారు బాలమ్మ, ఏలూరు నుంచి వచ్చిన లబ్దిదారు భవానీ, విజయవాడ నుంచి వచ్చిన లబ్దిదారు మంగతాయారు, సివిల్ సప్లై శాఖ అధికారులు, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీటీడీ బోర్డు చైర్మన్‌గా బీఆర్ నాయుడు..

టీటీడీ (తిరుమల తిరుపతి దేవస్థానం) పాలకమండలి చైర్మన్ గా బీఆర్ నాయుడు నియమితులయ్యారు. 24 మంది సభ్యులతో పాలక మండలి ఏర్పాటైంది. ఈ మేరకు పాలకమండలి నియామకం జీవోను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. టీటీడీ నూతన పాలకమండలిలో తెలంగాణ నుంచి ఐదుగురికి సభ్యులుగా అవకాశం దక్కింది.

టీటీడీ బోర్డు విషయంలో సీఎం చంద్రబాబు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించారు. సచ్చీలురు, హిందూ సమాజం పట్ల నమ్మకంగా పని చేస్తున్నారో, హిందువుల మనోభావాలకు అనుగుణంగా ఉంటారో వారిని మాత్రమే ఎంపిక చేయాలని మొదటి నుంచి చంద్రబాబు భావించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా మీడియా అధిపతి అయిన బీఆర్ నాయుడిని టీటీడీ చైర్మన్ గా నియమించినట్లు సమాచారం. అదే విధంగా ఎమ్మెల్యేలను కూడా పాలక మండలి సభ్యులుగా చేయడం ఆనవాయితీగా ఉంది.

జ్యోతుల నెహ్రూ సీనియర్ ఎమ్మెల్యే..
ప్రశాంతి రెడ్డి.. వైసీపీ ప్రభుత్వంలో కూడా టీటీడీ బోర్డు మెంబర్ గా చేశారు
ఎంఎస్ రాజు.. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన మడకశిర ఎమ్మెల్యే..
టీడీపీకి చెందిన వారిలో పనబాక లక్ష్మి మాజీ కేంద్ర మంత్రి..
తెలంగాణకు చెందిన టీడీపీ నేత నన్నూరి నర్సిరెడ్డి..
టీడీపీకి చెందిన సాంబశివరావు
మల్లెల రాజశేఖర్ గౌడ్ నంద్యాలకు చెందిన టీడీపీ నేత
జంగా కృష్ణమూర్తి-గుంటూరుకు చెందిన టీడీపీ నేత
జానకీదేవి-మంగళగిరికి చెందిన టీడీపీ నేత

## విచారణలో పోలీసులు అడిగిన వాటికి సమాధానం చెప్పా: రాజ్ పాకాల

బీఎన్ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం పోలీసులు రాజ్ పాకాలకు నోటీసులు ఇచ్చారు. అతని మొబైల్ ఫోన్‌ను సీజ్ చేశారు. ఈరోజు సుదీర్ఘంగా విచారించారు.

పోలీసుల విచారణ అనంతరం రాజ్ పాకాలను మీడియా పలకరించింది. విచారణకు సహకరించానని తెలిపాడు. ఫాంహౌస్‌లో జరిగింది కేవలం ఫ్యామిలీ పార్టీ మాత్రమే అన్నాడు. మా ఇంట్లో మేం ఫ్యామిలీ పార్టీ చేసుకోకూడదా? అన్నాడు. పోలీసుల వైఖరి వల్ల తమ కుటుంబం చాలా డిస్టర్బ్ అయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. విజయ్ మద్దూరి పోలీసుల వద్ద తమకు వ్యతిరేకంగా ఎలాంటి స్టేట్‌మెంట్ ఇవ్వలేదని వెల్లడించారు. అయినా అక్కడకు వచ్చిన వారిలో ఎవరో ఒకరకి డ్రగ్ పాజిటివ్ వస్తే తనకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. కావాలనే ఈ అంశాన్ని పెద్దదిగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు.

రాజ్ పాకాల విచారణ పూర్తయిందని నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ తెలిపారు. ఈ కేసు దర్యాప్తు దశలో ఉందన్నారు. అవసరమైతే రాజ్ పాకాలను మరోసారి విచారణకు పిలుస్తామన్నారు. మరోవైపు, తాను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నానని, విచారణకు హాజరు కాలేనని విజయ్ మద్దూరి పోలీసులకు తెలిపాడు. ఈ మేరకు ఆయన తన లాయర్ల ద్వారా పోలీసులకు సమాచారం పంపించాడు.

## రాజధాని అమరావతి, డిజైన్లపై మంత్రి నారాయణ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి డిజైన్లపై మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. డిజైన్లలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... రాజధాని నిర్మాణంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడతామన్నారు. రాజధాని అభివృద్ధి పనుల కోసం వచ్చే నెల 15 నుంచి డిసెంబర్ 31 లోగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు.

పాత టెండర్ల గడువు ముగిసినందున న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు కొత్త టెండర్లు పిలుస్తున్నట్లు చెప్పారు. సీఆర్డీఏ ఆధ్వర్యంలో వచ్చే జనవరి నుంచి రాజధాని అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయన్నారు. ఖజానా ఖాళీగా ఉన్నప్పటికీ అభివృద్ధి ఆపేది లేదన్నారు. ఐదేళ్లలో ప్రజల ఆదాయం రెట్టింపు కావాలనేది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు.

## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు... కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో రేవంత్ రెడ్డి

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ జాబితాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు ఉంది. నవంబర్‌లో మహారాష్ట్ర, ఝార?ండ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఒకే దఫాలో జరుగుతుండగా, ఝార?ండ్ ఎన్నికలు రెండు దఫాల్లో జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది.

మహారాష్ట్ర ఎన్నికల స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్లు ఉన్నాయి. జాబితాలో కేసీ వేణుగోపాల్, అశోక్ గెహ్లాట్, ముకుల్ వాస్నిక్, డీకే శివకుమార్, సచిన్ పైలట్, రణ్‌దీప్ సుర్జేవాలా, జి. పరమేశ్వర, ఎంబీ పాటిల్, కన్హయ కుమార్, అల్కా లాంబా తదితరులు కూడా ఉన్నారు.

## పలు మండలాల్లో భారీ వర్షం

**- నేలకొరిగిన వరి.. తడిసిన ధాన్యం**

**ఆసిఫాబాద్, అక్టోబరు 30 పల్లె వెలుగు న్యూస్ ::** కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో బుధవారం భారీ వర్షం కురిసింది. ఆసిఫాబాద్, కెరమెరి, వాంకిడి,కౌటాల మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురవగా దహెగాం, పెంచికలపేట, చింతలమానేపల్లి మండలాల్లో భారీవర్షం కురిసింది. భారీవర్షానికి ఆయామండలాల్లోని పొట్టదశలో ఉన్న వరి నేలకొరిగింది. పత్తిపంట తడిసి ముద్దయింది. దహెగాం మండలాల్లో కల్లాలో ఆరబెట్టిన వరి ధాన్యం భారీవర్షానికి తడిసి ముద్దయింది. భారీవర్షంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కవర్లు కప్పి ధాన్యాన్ని రక్షించుకునేందుకు తిప్పల పడ్డారు.

**పెంచికలపేట/ దహెగాం/చింతలమానేపల్లి:** పెంచికలపేట మండలంలోని చెడ్వాయి. గుంట్లపేట, మొట్లగూడ, పోతపల్లి, బొంబాయిగూడ గ్రామాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో కోత దశలో ఉన్న వరి పంట నేలకొరిగింది. కల్లాల్లో తడిసి అరబెట్టిన వరి ధాన్యం ముద్ద అయింది. చేతికి అందిన పత్తి పంట భారీ వర్షానికి తడిసి ముద్ద అయింది. కాక పోతే నెల రోజులుగా వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న మిరప పంటల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# అయోధ్యలో కన్నులపండువగా దీపోత్సవం..

అయోధ్య పురవీధుల్లో లక్షలాది జనవాహిన మధ్య రామలక్షణ వేషధారులు రథంపై ఊరేగగా, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా రథం లాగి తమ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. లేజర్ షోలు, డ్రోన్ షోలు, రామాయణ ఘట్టాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అయోధ్య మారుమోగింది. మయన్మార్, నేపాల్, మలేషియా, కంబోడియా, థాయ్‌లాండ్, ఇండోనిషా, భారతీయ కళా ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

అయోధ్య వెలిగిపోతోంది..

రామాలయ నిర్మాణం తర్వాత జరిగిన తొలి దీపోత్సవ్‌ను యోగి ఆదిత్యనాథ్ ప్రారంభిస్తూ, ఈనాటి దీపోత్సవ్ మనందరికీ గర్వకారణమని అన్నారు. ఇది మనమంతా జరుపుకుంటున్న 8వ దీపోత్సవమని చెప్పారు. ఎనిమిదేళ్ల క్రితం తొలి దీపోత్సవ్ జరుపుతున్నప్పుడు... యోగీజీ రామమందిరం నిర్మించడని ప్రతి ఒక్కరూ అడిగేవారని, రాముడు త్వరలోనే మనందరికీ ఆశీర్వదిస్తాడని ఆరోజు చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. రామాలయ నిర్మాణం కలసాకారమైనందుకు ప్రధాని మోదీకి మనమంతా కృతజ్ఞతలు చెప్పుకోవాలని అన్నారు. యావద్దేశం కోవిడ్ మహమ్మారితో పోరాడుతున్న సమయంలో ప్రధాని అయోధ్యకు వచ్చిన రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. ఈరోజు అయోధ్య వెలిగిపోతోందని, ఇవాళ వెలుగుతున్నవి కేవలం దివ్వెలు కావని, సనాతన ధర్మ విశ్వాసని చెప్పారు. "ఈరోజు మన కాశీ వెలిగిపోతోంది. భవ్య కాశీని ఈరోజు యావత్ ప్రపంచం చూస్తోంది" అని గర్వంగా చెప్పారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌తో కలిసి టూరిజం యాప్‌ను, అయోధ్య మేయర్ రాసిన ఒక పుస్తకాన్ని యోగి ఆదిత్యనాథ్ విడుదల చేశారు.



## కత్తులు, గొడ్డళ్లతో దాడులు చేసుకున్న ఆ రెండు పార్టీల కార్యకర్తలు..

**కడప పల్లె వెలుగు న్యూస్ :** జమ్మలమడుగు మండలం పెద్ద దండ్లూరులో రాజకీయ చిచ్చు రగులుకుంది. వైసీపీ వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ఓ భూ వివాదంలో చెలరేగిన వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. ప్రాణాలు పోయేలా దాడులు చేసుకునేలా చేసింది. ఈ ఘటనతో జమ్మలమడుగు నియోజకవర్గ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

జమ్మలమడుగు మండలం పెద్ద దండ్లూరు గ్రామంలో వైసీపీ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గీయులు పరస్పరం దాడులకు తెగబడ్డారు. ఓ భూవివాదంలో తలెత్తిన వివాదంతో గొడ్డళ్లు, వేట కొడవళ్లతో పరస్పర దాడులు చేసుకున్నారు. దీంతో ఏడుగురికి తీవ్రగాయాలు కాగా, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. పెద్ద దండ్లూరులో రామసుబ్బారెడ్డి, ఆదినారాయణ రెడ్డి అనుచరులైన ఇద్దరికి ఓ ల్యాండ్ విషయంలో గతంలో వివాదం చెలరేగింది. అప్పట్లో దీన్ని స్థానిక పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా వివాదం పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో తాజాగా మరోమారు వారి మధ్య వివాదం చెలరేగింది.

అయితే ఈసారి వైసీపీ, బీజేపీ శ్రేణులు మాటలతో సరిపెట్టుకోలేదు. ఏకంగా మారణాయుధాలతో ఇరువర్గాలూ దాడులు చేసుకున్నాయి. ప్రాణాలు పోయేలా పొడుచుకున్నారు. తమ ప్రత్యర్థుల రక్తం కళ్ల చూడాలని నరుక్కున్నారు. ఈ ఘర్షణతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. గ్రామస్థులంతా తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. బాధితులను వారి కుటుంబ సభ్యులు, బంధువులు హుటాహుటిన జమ్మలమడుగు, ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించారు. తన వర్గీయులను జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రిలో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పరామర్శించారు. గతంలో జరిగిన గొడవలను పోలీసులు పూర్తిస్థాయిలో పరిష్కరించలేదని ఆయన మండిపడ్డారు. పోలీసుల వల్లే మరోసారి ఘర్షణలు జరిగాయని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆరోపించారు.



## సీఎం జగనే ఇసుక వ్యాపారం చేశారు: ఎమ్మెల్యే కోటంరెడ్డి




**నెల్లూరు పల్లె వెలుగు న్యూస్ :** రూరల్ టీడీపీ కార్యాలయంలో బుధవారం జరిగిన 'ఉచిత ఇసుకపై జన ఆనందం' కార్యక్రమంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఉచిత ఇసుక విధానంపై భవన నిర్మాణ కార్మికులు, బిల్డర్లు, నిర్మాణదారులు, ట్రాక్టర్ల యజమానులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంలో ట్రక్కు ఇసుక ధర రూ.5 వేలు నుంచి రూ.6 వేలు ఉండేదని.. అయినా ఇసుక దొరికేది కాదన్నారు. ఇప్పుడు అదే ఇసుక రూ.1000 వస్తోందన్నారు. వైసీపీ హయాంలో సీఎం జగనే ఇసుక వ్యాపారం చేశారని, ఎమ్మెల్యేలకు ప్రశ్నించే అవకాశం ఉండేది కాదని, ఏజెంట్లుని పెట్టుకుని ఇసుక వ్యాపారం నడిపించారని ఆరోపించారు.


వైసీపీ హయాంలో ఇసుక ట్రాక్టర్లకు లోడ్ చేసేవాళ్ళు కాదని, టిప్పర్లు లోడ్ చేసేవాళ్ళని ఎమ్మెల్యే కోటంరెడ్డి అన్నారు. ఎందుకంటే ట్రాక్టర్లు పేదోళ్ళవి.. టిప్పర్లు ముఖ్యమంత్రివి.. ఇసుక టిప్పర్లు టచ్ చేస్తే సీఎం కార్యాలయం నుంచి కాల్ చేసే వాళ్లని.. ఎస్పీలు, కలెక్టర్లు ఏజంట్లుగా పని చేశారని అన్నారు. 11 సీట్లు ఇచ్చి జనం ఛీ కొట్టి తిరస్కరించారని.. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వానికి వైసీపీ నేతలు సహకరించాలని సూచించారు. ఇసుక విషయంలో వైసీపీ మాటలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. జగన్ పాలనలో ఇసుక విషయంపై ఎమ్మెల్యే, ఎంపీలకు మాట్లాడే హక్కు కూడా ఉండేది కాదన్నారు. జగన్ రాష్ట్రాన్ని దివాలా తీయిస్తే, చంద్రబాబు గాడిలో పెడుతున్నారన్నారు. ఇసుక కోళ్లగొట్టి జగన్ ప్రజల నెత్తిన భారం పెట్టారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేరుస్తున్నారని.. 'ఇసుక అధిక ధరల అంతం.. చంద్రబాబు పంతం' అని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

కాగా ఇసుక నేతల అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి పోలీసులు వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించారు. తెలంగాణకు పరుగులు తీస్తున్న ఇసుక వాహనాలకు కళ్లెం వేయాలని నిర్ణయించారు. తెలంగాణకు సరిహద్దుగా ఉన్న గ్రామాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతో పాటు టెక్నాలజీతో నిఘాను ముమ్మరం చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం తెలంగాణ సరిహద్దు గ్రామాల్లో పది చెక్‌పోస్టులు ఉన్నాయి. వాటిని మరింతగా పెంచడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో శివారున తెలంగాణ సరిహద్దును ఆనుకుని ఉన్న గ్రామాల్లో మొత్తం 17 చెక్‌పోస్టులు ఏర్పాటు చేయబోతున్నాయి. తెలంగాణలోకి ప్రవేశించడానికి మార్గాలు ఉన్న అన్ని గ్రామాల్లోను ఈ చెక్‌పోస్టులు పెడుతున్నారు.

**పోలీస్ అధికారులకు సీపీ హెచ్చరిక**

ఇసుక అక్రమ రవాణా పెరగడం, ధరలు విపరీతంగా ఉండడంతో పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు నియోజకవర్గాల్లో ఉన్న పోలీసు అధికారులతో కొద్దిరోజుల క్రితం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జిల్లా నుంచి ఇసుక ఒక్క రేణువు తెలంగాణలో పడినా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అసలు ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి ఏం చేయాలన్న దానిపై డీసీపీలతో సమావేశమై ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రస్తుతం జాతీయ రహదారిపై అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు ఉంది. దీన్ని పరిస్థితులను బట్టి వివిధ శాఖలు ఉపయోగించుకుంటాయి. దీన్ని పూర్తిస్థాయిలో వినియోగించడంతోపాటు సరిహద్దు గ్రామాల్లో కొత్తగా ఏడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడానికి సిద్ధమయ్యారు.

## రైల్వే ఉద్యోగిపై సైబర్ నేరగాళ్ల పంజా



**అనంతపురం, అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్ :** సైబర్ నేరగాళ్ల ఆగడాలకు అంతేలేకుండా పోతోంది. పలు రకాలుగా ప్రజలను మోసం చేస్తూ డబ్బులు చేజిక్కించుకునే పనిలో పడ్డారు సైబర్ నేరగాళ్లు. ఎంతో ఈజీగా ఎదుటి వారిని మోసం చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇప్పటికే సైబర్ నేరగాళ్ల మోసానికి అనేక మంది బలయ్యారు. తాజాగా సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కాడు ఓ రైల్వే ఉద్యోగి. ఎంతో చాకచక్యంగా రైల్వే ఉద్యోగిని మోసం చేసిన సదరు కేటుగాళ్లు.. అతడి వద్ద నుంచి ఏకంగా 72 లక్షలను వసూలు చేశారు. ఇంతకీ ఎవరా రైల్వే ఉద్యోగి.. అతడికి ఏమని చెప్పి బెదిరింపులకు పాల్పడ్డారు.. ఇది ఎక్కడ జరిగిందో ఇప్పుడు తెలుసుకుందాం.

సైబర్ నేరగాళ్ల పంజాకు ఓ రైల్వే ఉద్యోగి చిక్కాడు. గుత్తి ఆర్ఎస్‌కు చెందిన రైల్వే ఉద్యోగి షేక్ మొహమ్మద్ వలిపై సైబర్ నేరగాళ్లు పంజా విసిరారు. ఒక రోజు సైబర్ నేరగాళ్ల నుంచి రైల్వే ఉద్యోగికి కాల్ వచ్చింది. కాల్ సారాంశం ఏంటంటే.. తాము ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులమని.. ముంబైలో బాంబు బ్లాస్ట్‌లో మీ పేరు ఉందని క్రైమ్ బ్రాంచ్ పోలీసుల పేరుతో రైల్వే ఉద్యోగికి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ఉండాలంటే డబ్బులు పంపాలంటూ డిమాండ్ చేశారు సైబర్ నేరగాళ్లు. ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులమంటూ వచ్చిన ఫోన్ కాల్‌తో రైల్వే ఉద్యోగి షేక్ మొహమ్మద్ వలి భయపడిపోయాడు. నిజంగా ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులే కాల్ చేశారని భావించిన సదరు రైల్వే ఉద్యోగి... ఏ మాత్రం ఆలోచించకుండా దాదాపు రూ.72 లక్షల నగదును సైబర్ నేరగాళ్ల అకౌంట్లోకి ట్రాన్స్ఫర్ చేసేశాడు. చివరకు తాను మోసపోయానని గ్రహించిన షేక్ మొహమ్మద్ వలీ పోలీసులను ఆశ్రయించాడు.

సైబర్ నేరగాళ్ల మోసంపై గుత్తి పోలీస్‌స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. అయితే భారీ మొత్తంలో నగదు ట్రాన్స్ఫర్ కావడంతో ఈ కేసును జిల్లా ఎస్పీ జగదీష్ సీరియస్‌గా తీసుకున్నారు. ఆ ఫోన్ కాల్ ఎక్కడి నుంచి వచ్చింది.. ఎవరు ఫోన్ చేశారనే దానిపై ముమ్మరంగా విచారణ చేపట్టారు. దయచేసి ఎవరూ కూడా సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కవద్దని పోలీసులు కోరుతున్నారు. మీకు వచ్చిన ఫోన్ కాల్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని.. ఆ ఫోన్ కాల్ నిజమైనదా లేదా చూడాలని.. అనుమానం వస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఖాకీలు చెబుతున్నారు.

## భ్రూణ హత్యలను నివారించాలి

**మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ కేంద్రాలను ఉపేక్షించొద్దు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**ఆదోని, అక్టోబరు 30 పల్లె వెలుగు న్యూస్** లింగ వివక్షకు కారణమవుతున్న భ్రూణ హత్యల నివారణకు కృషిచేయాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. బుధవారం కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. పీసీ పీఎన్డీటీ చట్టాన్ని ఉల్లంఘిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. తల్లిదండ్రుల ఆలోచనా విధానంలో మార్పులు తీసుకురావడం ద్వారానే భ్రూణ హత్యలను నివారించవచ్చన్నారు. ఈ మేరకు అవగాహన కలిగించాలని కోరారు. లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ కేంద్రాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమిస్తే ఔరూ.50వేలు జరిమానాతో పాటు మూడేళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. స్కానింగ్ కేంద్రాల అక్రమాలపై ఖచ్చితమైన సమాచారం అందించిన వారికి రూ.25వేల నుంచి రూ.లక్ష వరకు బహుమతి ఇస్తామన్నారు. ఆదోని డివిజన్ పరిధిలో 48 స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని, కొత్తగా ఐదు కేంద్రాలు అనుమతి కోసం దరఖాస్తు చేసుకోగా ఉన్నతాధికారులకు నివేదించినట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో తెలిపారు స్కానింగ్ కేంద్రాలను మూడు నెలలకోసారి తనిఖీచేయాలని, నిబంధనలను విరుద్ధంగా వ్యవహరిస్తే అనుమతి రద్దుచేయాలని అన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో సత్యవతి, జిల్లా నోడల్ అధికారి డా నాగప్రసాద్, చిన్నపిల్లల వైద్యులు పరిమళ, డెమో అధికారి శ్రీనివాసులు, డిప్యూటీ డెమె అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మానిటరింగ్ కన్సల్టెంట్ అధికారి సుమలత, డిప్యూటీ డీఈవో వెంకటరమణారెడ్డి, ఎంఈవోలు రాజేంద్ర శ్రీనివాసులు పాల్గొన్నారు.





## -కొత్త బ్రిడ్జి10. సంవత్సరములు అయిన పూర్తికాని వైనం

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 30 . పల్లె వెలుగు న్యూస్ ):నంద్యాల పట్టణ శివారు ప్రాంతంలో కుందు .మద్దిలేరు. వాగు పై 100 సంవత్సరముల బ్రిడ్జి శిథిలావస్థకు చేరిన పట్టించుకోని అధికారులు ప్రక్కన 10 సంవత్సరాల నాడు మొదలుపెట్టి ఇప్పటికీ పూర్తికాని బ్రిడ్జి. నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధులు. అధికారులు. ఆ ప్రాంతాన్ని

## పాత బ్రిడ్జి శిధిలావస్థ

సిపిఐ పట్టణ సమితి బృందం పరిశీలించడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు.అనంతరం మాట్లాడుతూ కుందు .మద్దిలేరు వాగుపై గత 100 సంవత్సరముల నాడు నిర్మించిన వంతెన నేడు శిథిలావస్థకు చేరి ఎప్పుడు పడిపోతుందో తెలియడం లేదు వంతెనపై ఒక అడుగు లోతు గుంతలు ఉన్నవి 40. 50 టన్నుల లారీలు టిప్పర్లు తిరుగుతూ ఉంటాయి. శనివారం వచ్చిందంటే రాణి మహారాణి దగ్గర జరిగే జీవాల సంత వల్ల ట్రాఫిక్ అంతరాయం కలిగి ఈద్గా దగ్గరకి ట్రాఫిక్ చేరుకోవడం జరుగుతుంది ఆ భారం కూడా వంతెన పై పడుతుంది అదేవిధంగా . ఎస్ఆర్బిసి . టిడ్కో గృహాలకు. నందమూరి నగర్. వైయస్సార్ నగర్. పులిమద్ది. రాయమార్పూర్. మునగాల. పోలూరు. మీదుగా వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతూ ఉంటాయి. అది ప్రమాదంగా మారిందని ప్రక్కన కొత్త బ్రిడ్జి 10 సంవత్సరముల నాడు టిడిపి ప్రభుత్వంలో మొదలుపెట్టి 70 శాతం పూర్తి అయినది ఆ



ప్రభుత్వము పోయి వైఎస్ఆర్పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కూడా బ్రిడ్జి పూర్తి కాలేదు మరలా ఇప్పుడు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. రెండు నెలల క్రితం మినిస్టర్ ఫారుక్ గారు వచ్చి ఆ బ్రిడ్జిని పరిశీలించడం కూడా జరిగింది కానీ ఇంతవరకు పని మొదలు పెట్టలేదు ఇప్పటికైనా కొత్త వంతెనను పూర్తి చేయలేని ఎడల పాత వంతెన ఎప్పుడు కూలిపోతుందో తెలియదు ఏదైనా జరగడానికి జరిగితే అందుకు ప్రజాప్రతినిధులు అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నందమూరి నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి ఎస్ హుస్సేన్నా. సభ్యులు కళ్యాణ్. జోసఫ్. చిన్న. వెంకటేశ్వర్లు. రాజు. మా భాష. తదితరులు పాల్గొన్నారు .

# నంద్యాల ఐఎమ్ఎఫ్ఎల్ డిపోలో నూతన హమాలీలను చేర్చుకోవాలి

**-సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ**

**-జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ డిమాండ్**

నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 30 . పల్లె వెలుగు న్యూస్ :నంద్యాల జిల్లాకు చెందిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజస్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ నందు నూతనంగా హామాలిలను చేర్చుకోవాలని 36మందికి పర్మిషన్ 2017లో వచ్చిన ఇక్కడి అధికారులు వాటిని పూర్తి చేయకుండా వున్న వారితోనే గొడ్డు చాకిరి చేయిస్తున్నారని సిపిఐ (యం యల్ ) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు గాలి రవిరాజ్ ఆరోపించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త వారిని తీసుకోవాలంటే లక్షల వరకు డిమాండ్ చేస్తున్నారని వారు ఆరోపించారు.హమాలీలు తక్కువగా వున్నారని బుజంతో చేయవలసిన పనులను యంత్రాలా ద్వారా చేయిస్తూ రూల్స్ కు వ్యతిరేకంగా పనులు చేయిస్తున్నారని అసలు 2017లో 36 మందికి పర్మిషన్ వచ్చిన ఎందుకు తీసుకోలేదని వారు అధికారులను సూటిగా ప్రశ్నించారు కనీసం అక్కడ డియం ను నియమించక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిద్రర్శనమన్నారు ఇక్కడ కర్నూల్ జిల్లా కు చెందిన వారే హామాలిలుగా వున్నారే తప్ప నంద్యాల జిల్లా కు చెందిన వారిని ఎందుకు నియమించడం లేదని వారు అధికారులను ప్రశ్నించారు.ప్రతి డిపోలో హమాలీలు మ్యాన్ పవర్ లో 24%తక్కువగా వున్న ఎందుకు నియమించడం లేదని వారు ప్రశ్నించారు ఇకనైనా అధికారులకు చిత్తశుద్ధి ఉంటే హమాలీలకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్




చేశారు ఇకనైనా జిల్లా కలెక్టర్ గారు చొరవ తీసుకొని కాళీలను పూర్తి చెయ్యాలని వారు కోరారు లేని యెడల కార్యాలయం ముందు ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

# జూనియర్,డిగ్రీ కళాశాలలను ప్రభుత్వ పరం చేయాలి



**విద్యార్థి యువజన సంఘాల జేఏసీ డిమాండ్ :**

పల్లె వెలుగు న్యూస్ వెలుగోడు : వెలుగోడు జూనియర్ డిగ్రీ కళాశాలలను ప్రభుత్వ పరం చేయాలని విద్యార్థి యువజన సంఘాల జేఏసీ జిల్లా ఉప అధ్యక్షుడు శివశంకర్ అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ ఈ కళాశాలలను గత వైసిపి పాలనలో ప్రైవేట్ పరం చేసి ప్రస్తుతం నడిపిస్తున్నారని అన్నారు. గతంలో వెలుగోడు గ్రామ ప్రజలు విద్యావంతులు ఎందరో మేధావులు కలిసి కళాశాలలకు ఆర్థిక వనరులను సమకూర్చి వెలుగోడు మండల ఎడ్యుకేషన్ సొసైటీ అని ఒక ఆర్గనైజేషన్ స్థాపించి ఆర్గనైజేషన్ ద్వారా డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాలలు ఎయిడెడ్ కళాశాలలుగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కళాశాలలో ఎయిడెడ్ లో ఉండి గత కొన్ని ఏళ్ల నుండి ఎందరో మేధావులను విద్యావంతులను తయారుచేసి ఈ సమాజ శ్రేయస్సుకు తోడ్పాటు అందించిన చరిత్ర వెలుగోడు జూనియర్ డిగ్రీ కళాశాలలకు ఉందని గుర్తు చేశారు అయితే ఈ రెండు కళాశాలలను గత వైసీపీ ప్రభుత్వంలో ప్రైవేటుపరం చేసి పేద విద్యార్థులకు విద్యను అందని ద్రాక్షగా మార్చారని వెలుగోడు పట్టణంలోని విద్యార్థులు అదేవిధంగా చుట్టుపక్క గ్రామాల విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలంటే ఇతర ప్రాంతాలకు వలస పోయి చదువుకోవాల్సిన పరిస్థితి దాపరించిందని తెలిపారు. ప్రస్తుతం కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలి ఆదిపత్యాల కోసం ప్రయత్నాలు చేయడం బాధాకరమైన విషయం అన్నారు ఇప్పటికైనా యాజమాన్యాల స్పందించి కళాశాలలను ప్రభుత్వ పరం చేయడం ద్వారా పేద



విద్యార్థులకు మంచి చేసిన వారు అవుతారని తెలిపారు ప్రైవేటుగా కళాశాలలు ఏర్పడ్డాక సరైన మౌలిక సదుపాయాలు లేక అదే విధంగా సరైన బోధన బోధన ఇతర సిబ్బంది లేక కళాశాలలోని విద్యార్థుల సంఖ్య నానాటికి తగ్గిపోతుందని తెలిపారు తక్షణం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈ కళాశాలలను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గణేష్ రహంతుల్లా అరుణ్ కుమార్ వినోదు వెంకటేష్ శివకృష్ణ లు పాల్గొన్నారు

## చట్ట పరమైన చర్యలు తీసు కోవాలని డి ఎస్ పి కి వినతి ఆళ్లగడ్డ ముస్లిం జె ఎ సి

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 30, పల్లె వెలుగు న్యూస్ ప్రపంచ శాంతి ప్రదాత జగత్ ప్రవక్త మహమ్మద్ సలల్లాహు అలైహి వసల్లాం పై అనుచిత వ్యాఖ్యలు చేసి, హిందూ, ముస్లిం ల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నం చేసిన నరసింహానంద్ సరస్వతి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ డి.ఎస్.పి రవికుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల భాష మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి ముస్లింల మనోభావాలను దెబ్బతీసేవిధంగా యూపీ రాష్ట్రంలోని ఘజియాబాద్ కు చెందిన మతోన్మాది నరసింహ నందు సరస్వతి మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా బాధకారం అన్నారు. ఆయన పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు డి.ఎస్.పి రవికుమార్ సానుకూలంగా స్పందించి తప్పకుండా చర్యలు తీసుకునే విధంగా మా వంతు కృషి చేస్తామని తరలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ జేఏసీ సభ్యులు గౌస్ పీర్, మసీఉల్లా అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లి రైతుకు న్యాయం జరిగే దాకా పోరాటం

కర్నూలు అగ్రికల్చర్, అక్టోబరు 30 పల్లె వెలుగు న్యూస్ (ఆంధ్రజ్యోతి):ˇర్నూలు మార్కెట్ యార్డులో పది రోజులుగా ఉల్లి రైతులు ఇబ్బంది పడుతున్నా అధికారులు న్యాయం చేయడం లేదని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అన్నారు. బుధవారం రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి నిరసన తెలియజేశారు. దీంతో బస్టాండు ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. నాలుగో పట్టణ పోలీసులు స్పందించి వాహనాలను వివిధ మార్గాల్లో రాకపోకలకు అనుమతించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ రైతుల సమస్యను పరిష్కరించమంటే.. తమ గొంతు నొక్కే ప్రయత్నం చేయడం దారుణమని ఆరోపించారు. ఇదే పరిస్థితి కొనసాగితే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## టిడిపి కూటమి ప్రభుత్వం విద్యార్తుకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి.

## డిమాండ్ చేసిన ఎస్ఎఫ్ ఎఐవైఎఫ్.

బేతంచెర్ల అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్ బేతంచెర్ల పట్టణంలోని ఎస్ఎఫ్ఐ, ఎఐవైఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాణ్యం సిమెంట్స్ జూనియర్ కళాశాల నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు విద్యారంగ సమస్యలను టిడిపి కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ర్యాలీ నిర్వహించారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయం దగ్గర ధర్నాచేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యన్నా ఉదయ్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మధు శేఖర్ లు మాట్లాడుతూ, టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే,విద్యారంగంలో సమూల మార్పులు చేసే బాధ్యత తీసుకుంటానని, యువగళం పాదయాత్రలో నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినా,విద్యార్థులకు ఇచ్చిన హామీలపై పెదవి విప్పలేదని వారన్నారు. తల్లికి వందనం పూర్తి ఫీజు రీఎంబర్స్ మెన్ట్ పై ఇచ్చిన హామీలు అమలులో స్పష్టత లేదని, ఈ హామీలు అమలు చేయాలని విద్యార్థి సంఘాలు కోరాయి .గత ప్రభుత్వం విద్యా దీవెన, వసతి దీవెన నిధులు 3480 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని, దీనివల్ల చదువు పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం పడరాని పాట్లు పడుతున్నారని వారన్నారు. గతంలో జీవో నెంబర్ 77 అమలతో ప్రైవేట్, ఎయిడెడ్ విద్యాసంస్థలో పీ.జీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు




రీయంబర్స్మెంట్ నిలిపివేసిందని, ఉన్నత చదువులు చదువుకోవాలని విద్యార్థులు ఫీజులు కట్టి చదువుకోలేక, చదువుకు దూరము అయ్యారని వారు తెలిపారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీమెర్స్మెంట్ ను విడుదల చేయాలని, అదేవిధంగా జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్స్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ మారుతి కు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు చరణ్ నాయక్, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు సంఘాల నాయకులు చరణ్ నాయక్, మనోహర్, శ్రీకాంత్, కార్తిక్, భూపతి ఏఐఎస్ఎఫ్ నాయకులు అనిల్,తరుణ్,మహమ్మద్, సురేంద్ర,చరణ్,సుజిత్,అక్షిత్,రఘునందన్,మనోజ్,మహేష్,రాజేష్,హేమంత్,రవితేజతదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## తుడాలో ఘనంగా ఆయుధపూజ.



తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్ తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థలో బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య వాహనాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడుతూ ఈ దీపావళి వేళ అందరి కుటుంబాల్లో వెలుగులు నిండలాని, అందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని అన్నారు. అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆయుధపూజ కార్యక్రమంలో తుడా సెక్రటరీ వెంకట నారాయణ, సూపరింటెండెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్రయ్య, ఎల్.ఏ.ఓ. సుజన, ఏ.ఏ.ఓ.సుగుణ, పి.ఓ దేవికుమారి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.లి

## బాలిక మృతి కారుకులను అరెస్ట్ చేయాలి

వడ్డేపల్లి పల్లె వెలుగు న్యూస్ : బాలికల బలవన్మరణానికి కారకులైన సీడ్ ఆర్గనైజర్‌ను తక్షణమే అరెస్టు చేయాలని ఎంఎస్పీ జిల్లా కన్వీనర్, ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఐజ రాజు డిమాండ్ చేశారు. బుధవారం శాంతినగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కొంకల భీమన్నమాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లెపాడు మస్తాన్‌మాదిగ, వడ్డేపల్లి మండల నాయకుడు ఏసేపు మాదిగ, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు రాజశేఖర్, ఐజ దేవరాజు పాల్గొన్నారు.

## హిందూ కార్తీక వన భోజన కార్యక్రమం.





బేతంచెర్ల అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్ సురభి గోపాల ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందూ కార్తీక వన భోజన కార్యక్రమం నవంబర్ నెల 3 వతేది ఆదివారం కాల్వబుగ్గలో సురభి గోశాల భారతీయ స్ఫూర్తి కేంద్రము స్థలం నందు నిర్వహింతురని,సురభి గోశాల ట్రస్ట్ అధ్యక్షులు ఇఎస్. మారుతికృష్ణన్ శర్మ (బేతంచెర్ల )కార్యదర్శి వంగాల నాగేశ్వర రెడ్డి, కోశాధికారి ఎం. మధు మోహన్ రెడ్డిలు ప్రకటన ద్వారా తెలియ జేశారు.అక్కడే సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సభ లో ముఖ్య వక్తలుగా బివి నాగేంద్ర ప్రసాద్ ( వికాస భారతి సంఘటన కార్యదర్శి ),విజయభారతి (భారతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షురాలు. న్యూ ఢిల్లీ ),మావుదురు సూర్య నారాయణ మూర్తి (ప్రాంత కార్యదర్శి, జాతీయ సాహిత్య పరిషత్, భాగ్యనగరం ) వారు ఉపన్యసిస్తారని సురభి గోపాల ట్రస్ట్ నిర్వాహకులు తెలియజేశారు.

## కురువవంశీయులు కార్తీక మాసం వనభోజన విజయవంతం చేయండి




నంద్యాల బ్యూరో. అక్టోబర్ 30 . పల్లె వెలుగు న్యూస్ :నంద్యాల పట్టణ కురువ సంఘం ఆధ్వర్యంలో కురువవంశీయులకు కార్తీక మాసం సందర్భంగా నవంబర్ 3వ తారీకు అనగా ఆదివారం నాడు ప్రథమ నంది వైయస్సార్ కళ్యాణ మండపం నందు వనభోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు క్రైప విజయ కిరణ్ మరియు కార్యదర్శి కల్లె విజయ్ కుమార్ తెలిపారు. నంద్యాల పట్టణ, పరిసర గ్రామ మరియు బిల్లలాపురం కురువ వంశీయులు కుటుంబ సమేతంగా రావాలని సంఘ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమము ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని అధ్యక్షులు చెప్పారు. కార్యక్రమం అనంతరము పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమమునందు ప్రతిభ కనబరిచిన పిల్లలకు ప్రోత్సాహక బహుమతులు ఉన్నట్టు అధ్యక్షులు వారు తెలిపారు.

## శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



శ్రీశైలం . అక్టోబర్ 30 . పల్లె వెలుగు న్యూస్ శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం లోక కల్యాణం కోసం దేవస్థానం బుధవారం ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించినట్లు కార్యనిర్వహణాధికారి చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు.ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## అత్యవసర పనులకు ప్రాధాన్యం

**శివారు ప్రాంతాల్లో వసతుల కల్పనకు ప్రణాళికలు**

**నగరపాలక కమిషనర్ రవీంద్ర బాబు**



కర్నూలు . పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......నగరంలో ప్రజలకు అత్యవసరమైన పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం పందిపాడు, గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలోని బి.ఆర్. రెడ్డి నగర్, వివియస్ ఫంక్షన్ హాల్ రోడ్, సాయినాథ్ నగర్ తదితర ప్రాంతాల్లో కమిషనర్ విస్తృతంగా పర్యటించి, స్థానిక సమస్యలపై ఆయా కాలనీవాసులతో చర్చించారు. అలాగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాల్లో ఫిర్యాదులు వచ్చిన ప్రదేశాలను పరిశీలించారు. పలు కాలనీల్లో తక్షణమే మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఈఈ నరేష్, ఏఈ భాను ప్రకాష్ పాల్గొన్నారు.

## టపాకాయలు కాల్చేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి - చాగలమర్రి ఎస్ఐ రమేష్ రెడ్డి......



**పల్లె వెలుగు న్యూస్ /చాగలమర్రి న్యూస్ :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆనందోత్సవాల మధ్య జరుపుకునే పండుగ దీపావళి అని అలాంటి దీపావళి పండుగలో ఆనందం ఎంత ఉంటుందో ప్రమాదం కూడా అంతే ఉంటుందని చాగలమర్రి ఎస్ఐ రమేష్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ టపాసులు కాల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.

**టపాసులు కాల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు :**

చేతులకు శానిటైజర్ రాసుకుని దీపాలు వెలిగించడం, క్రాకర్స్ కాల్చడం వంటివి చేయవద్దు, ఒకవేళ అలా చేస్తే చేతులకు మంటలు అంటుకునే ప్రమాదం ఉందన్నారు. టపాసులు కాల్చేటప్పుడు కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని. టపాసులు కాల్చే సమయంలో ప్రమాదవశాత్తూ దుస్తులకు మంటలు అంటుకునే అవకాశం ఉంటుంది. కాటన్ మినహా ఇతర వస్త్రాలకు త్వరగా మంటలు అంటు కుంటాయన్నారు. కాబట్టి కాటన్ దుస్తులు ధరించడం మంచిదన్నారు.టపాసులు కాల్చేటప్పుడు కళ్లకు రక్షణగా కళ్లజోడు ధరించడం మంచిదని తద్వారా నిప్పు రవ్వలు కళ్లలో పడకుండా ఉంటుందన్నారు. పేలకుండా ఆగిపోయిన టపాసులను తిరిగి వెలిగించే ప్రయత్నం చేయవద్దన్నారు. ఎందుకంటే అది అకస్మాత్తుగా పేలితే గాయపడే ప్రమాదం ఉంటుందనన్నారు, గాజు, లోహపు పాత్రల్లో టపాసులు పేల్చడం ప్రమాదకరమన్నారు.చాగలమర్రి మండల ప్రజలకు దీపావళి శు భాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులు కష్టపడి చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలి

### ఘనంగా న్యూక్లియర్ జూనియర్ కళాశాల వార్షిక దినోత్సవం

### -ప్రిన్సిపల్ మురళీధర్ రెడ్డి



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 30 . పల్లె వెలుగు న్యూస్** నంద్యాల పద్మావతి నగర్ నందు గల న్యూక్లియర్ జూనియర్ కళాశాల వార్షిక దినోత్సవాన్ని ఆర్కే ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మురళీధర్ రెడ్డి మరియు డైరెక్టర్ వాసుదేవ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మురళీధర్ రెడ్డి ప్రారంభ ఉపన్యాసం ఇచ్చారు . ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని మంచి మార్కులు సాధించి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. 2024 లో జూనియర్ ఎంపీసీ విభాగంలో అత్యధికంగా స్నేహలత రెడ్డి, తస్నీమ్, కార్తీక , అలీనా కాటూన్ , 465 /470మార్కులు జూనియర్ బైపీసీ విభాగంలో మహీన్ 435/440 మార్కులు జూనియర్ సీఈసీ విభాగంలో సాదియా సుల్తానా480/500 మార్కులు సాధించారు అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఫలితాలలో జిల్లాలోని అత్యుత్తమ మార్కులు సాధించినటువంటి సంస్థ న్యూక్లియస్ జూనియర్ కళాశాల గా పేర్కొన్నారు. మరియు మిగతా టాపర్స్ ని అభినందించారు.కళాశాల డైరెక్టర్ వాసుదేవ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాలకు మంచి ఫలితాలు వచ్చేలా కృషిచేసిన బోధన మరియు బోధ నేతల సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల సలహాదారుడు ఎమ్.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ వార్షికోత్సవ వేడుక నిర్వహణ చాలా మంచి సంప్రదాయమని ఇలాంటి వేడుకలు విద్యార్థుల మధ్య మంచి ఆరోగ్యకరమైన బాంధవ్యాలు ఏర్పరచుకుంటారని ఈ కార్యక్రమాల కోసం విద్యార్థులు ఎలా కష్టపడ్డారు అలాగే జాతీయ స్థాయి పరీక్షల కోసం కష్టపడి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో జీ. శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరంలో గత ఫలితాల కంటే అత్యధిక స్థాయిలో ఫలితాలు ఉంటాయని విద్యార్థులు కూడా చక్కటి ప్రణాళికతో కష్టపడుతున్నారని విద్యార్థులను ప్రశంసించారు.ఈ సందర్భంగా ప్రముఖ తెలుగు కవి, శత సన్మాన గ్రహీత,కొప్పుల ప్రసాద్ ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాల సంబరాలు, అంబరాన్ని అంటాయి.



## బాలిక మృతిపై దర్యాప్తు జరిపించాలి

### ఎన్హెచ్పీఎస్ జిల్లా చైర్మన్ రంజిత్కుమార్

**గద్వాల టౌన్, అక్టోబరు 30 పల్లె వెలుగు న్యూస్** : బాలిక మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్కుమార్ డిమాండ్ చేశారు. బాలిక మృత దేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించి వాస్తవాలను బయటపెట్టాలన్నారు. పట్టణంలోని సమితి కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మృతికి కారకులైన నిందితులను అరెస్టు చేయాలని, ఈ సంఘటనపై ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ స్పందించకపోవడం బాధ్యతారాహిత్యమన్నారు. వాస్తవాలను వెలికి తీసేందుకు రీ పోస్టుమార్టం నిర్వహించాలన్నారు. నిందితులను అరెస్టు చేసే వరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. పోరాట సమితి కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు రంగస్వామి, వెంకట్రాములు, ప్రేమరాజ్, గోపాల్ ఉన్నారు.

# ఉరుసు మహోత్సవ ఏర్పాట్లను ముమ్మరం చేయాలి








### జిల్లా ఇంఛార్జి కలెక్టర్ అదితి సింగ్‌లి

### నవంబర్ 3న ప్రారంభ సూచికగా చేలా ఊరేగింపు ఉత్సవం నిర్వహణ

### నవంబర్ 11వ తేదీ నుండి 21వ తేదీ వరకు కన్నుల పండుగగా ఉరుసు మహోత్సవాలు

**కడప చీఫ్ బ్యూరో అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్** నవంబర్ 3వ తేదీ నుండి నవంబర్ 21వ తేదీ వరకు కన్నుల పండుగగా జరుగనున్న "అమీన్ పీర్ దర్గా" ఉరుసు మహోత్సవ ఏర్పాట్లను ముమ్మరం చేయాలని.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో.. అమీన్ పీర్ దర్గా ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ అదితి సింగ్ అధ్యక్షతన.. సమీక్షా సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిలుగా జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ తోపాటు... జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఆర్వో గంగాధర్ గౌడ్, అమీన్ పీర్ దర్గా మేనేజర్ మహ్మద్ అలీఖాన్, ఆర్డీవో జాన్ ఇర్విన్, నగర కమీషనర్ మనోజ్ రెడ్డి, ఉరుసు ఉత్సవ కమిటీ సభ్యులు, సంబందిత శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ... ఊరుసు మహోత్సవాల్లో భాగంగా.. నవంబర్ 3వ తేదీ నిర్వహించే "చేలా" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఊరుసు ప్రారంభ సూచికగా ఈ కార్యక్రమాన్ని దర్గా నుండి నగరంలోని పలు ప్రధాన మార్గాల ద్వారా దాదాపు 500 మందితో ఊరేగింపుగా నిర్వహించి చివరగా పీఠాధిపతులు వారి గృహం వరకు వెళ్లి.. చేలా సమర్పణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణకు దర్గా కమిటీ సభ్యులు అందరూ ఎలాంటి కొరత లేకుండా సమన్వయ సహకారం అందివ్వాలన్నారు.

ఉరుసు మహోత్సవానికి లక్షలాది మంది భక్తులు వస్తారని వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేయాలని ఎక్కడా ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా గట్టి భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పరిశుభ్రత ఏర్పాట్లను చూడాలన్నారు. పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, మంచినీరు వసతులకు ఎలాంటి కొరత లేకుండా.. ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అధిక సంఖ్యలో వైద్య సిబ్బందిని వైద్యాధికారులను నియమించి ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే 108, అంబులెన్స్ తదితర వాహనాలతో పాటు అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం శాఖల వారీగా చేస్తున్న ఏర్పాట్లపై ఇంచార్జి కలెక్టర్ సమీక్షించారు.

గతంలో కంటే ఈ ఏడాది ఉరుసు ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేలా ప్రజలందరూ కుటుంబ సమేతంగా హాజరై ఉత్సవాలను దిగ్విజయం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

ఇళ్ల ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ.. పోలీస్ శాఖ అన్ని కోణాలలో భద్రత ఏర్పాట్లను చేపట్టడం జరిగిందన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఉరుసు మహోత్సవాన్ని జరిపించడంలో పోలీసు శాఖ అన్ని రకాల భద్రత చర్యలను చేపట్టిందన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా.. రూట్ మ్యాపింగ్ చేసి సిబ్బందికి డ్యూటీలు కేటాయించడమైందన్నారు. దర్గా కమిటీ సహకారంతో.. దర్గాను వెళ్లే మార్గాల్లో.సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో... డిప్యూటీ డిఎం హెచ్ ఓ డా. ఉమామహేశ్వర కుమార్, ఫైర్ అధికారి ధర్మారావు, ఆర్టీసీ ఆర్ ఎం గోపాల్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఇమ్రాన్, డీఐ పిఆర్వో వేణుగోపాల్ రెడ్డి, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రాకేష్, తదితర శాఖల అధికారులు, దర్గా మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలి..

**సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి...**

**జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్**

**హెూల్ సేల్ ట్రేడర్స్ , షాపుల యజమానులు సిసి కెమెరాలు స్వచ్ఛంధంగా అమర్చుకోవాలి.**

**ప్రపంచంలో డిజిటల్ అరెస్టులు ఎక్కడా లేవు అటువంటి వదంతులు నమ్మకండి.**

**సైబర్ నేరంకు గురైతే గంట లోపే డయల్ 1930 కి ఫోన్ చేసి సమాచారం అందించండి .**





**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో..**బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో కర్నూలులోని హెూల్ సేల్ ట్రేడర్స్ , కిరాణా మర్చంట్ అసోసియేషన్, క్లాత్ మర్చంట్ అసోసియేషన్, , బంగారు షాపు అసోసియేషన్ల తో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ సమావేశం నిర్వహించారు. పలు సూచనలు, సలహాలు చేశారు.

ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...సైబర్ నేరాలు, ఉద్యోగాల పేరుతో మోసపోకూడదన్నారు.

కర్నూలు పట్టణంలో నేర నియంత్రణకు వ్యాపారస్తులు స్వచ్చందగా సిసి కెమెరాలు అమర్చుకోవాలన్నారు. నేరం జరిగన వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహాకరించాలన్నారు.

కర్నూలు పట్టణంలో మరిన్ని సిసి కెమెరాలు అమర్చేందుకు మున్సిపల్ శాఖ సహాకారంతో ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఎమైనా సమస్యలుంటే డయల్ 100 గాని లేదా డయల్ 112 కు గాని కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సిబిఐ నుండి నుండి కాల్స్ చేస్తున్నామని, డిజిటల్ అరెస్టు పేరుతో వీడియో కాల్స్ , అనవసర లింకులు క్లిక్ చేయవద్దని, ఓటిపిలు, డ్రగ్స్ కేసులో మీ అబ్బాయి ని కిడ్నాప్ చేస్తున్నామని, కొరియర్ వచ్చిందని , లాటరీ తగిలిందని, పెట్టుబడులు పెట్టండి డబల్ చేస్తామని, అపరిచితుల నుండి వచ్చే వాట్సాప్ కాల్స్ చేస్తూ , వీడియో కాల్స్ చేస్తూ అమాయకులైన ప్రజలను సైబర్ నేర గాళ్ళు సైబర్ నేరాలకు గురిచేస్తున్నారన్నారు. జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిసిన బంధువులకు కూడా తెలియజేయాలన్నారు. అవగాహన చేయాలన్నారు.

సైబర్ నేరం బారిన పడితే వెంటనే ఒక గంట లోపే 1930 కి సమాచారం అందించాలన్నారు. సైబర్ క్రైమ్ పోర్టల్ లో %షష.ఎఎవతీఎతీఱఎవ.స్త్రశీఱ.ఱఅ% ఫిర్యాదు చేయాలన్నారు. మైనర్లు బైక్ లు నడపడం, ట్రిపుల్ రైడింగ్, ట్రాఫిక్ సమస్యలు, పాతబస్తీ లో ఒన్ వే రూట్, పార్కింగ్ వంటి విషయాల గురించి వ్యాపారస్తులు ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కి విన్నవించారు. ఈ సమస్యల పై జిల్లా ఎస్పీ స్పందిస్తూ చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, కమాండ్ కంట్రోల్ సిఐ శివశంకర్ , స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు ఖాజావలి, మల్లికార్జున, హనుమంతయ్య, కిరాణం అసోషియేషన్, క్లాత్ మర్చంట్స్ అసోషియేషన్, బంగారు షాపుల అసోషియన్ ల వారు పాల్గొన్నారు.

# రూ..11.16 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్లకు మరమ్మతులు

**రెండు,మూడు రోజుల్లో పనులు మొదలు కావాలి**

**డిసెంబరు నెలాఖరు నాటికి పనులన్నీ పూర్తి కావాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......**జిల్లాలో 412 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్లపై గుంతలు పూడ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 11.16 కోట్లు మంజూరు చేసిందని, ఈ పనులు రెండు,మూడు రోజుల్లోపు మొదలు కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణంపై సంబంధిత శాఖ ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబరు చివరి నాటికి మరమ్మతు పనులను పూర్తి చేసి గుంతలు లేని రహదారులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ఆదేశించారు...రోడ్లపై గుంతలు ఉండడం వల్ల కొన్ని చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ అంశానికి అధిక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన రోడ్లపై గుంతలు పూడ్చే పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రధానంగా కోడుమూరు నుండి ఎమ్మిగనూరు వరకు ఉన్న రహదారిని టాప్ ప్రయారిటీ గా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు...15 రోజుల తర్వాత రోడ్ల నిర్మాణానికి సంబంధించి పనుల వారీగా పురోగతిపై సమీక్షిస్తామని, అప్పటికి కచ్చితంగా పురోగతి చూపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

వర్షాల వల్ల 260.57 కి.మీ పొడవునా దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మత్తుల కోసం మరో రూ. 5.22 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగిందని, నిధులు త్వరలో మంజూరు అవుతాయని, ఈ రోడ్లను కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండల కేంద్రాల నుండి గ్రామాలకు వెళ్లే 14 రోడ్ల నిర్మాణానికి సంబంధించి ఎన్ఆర్ఈజిఎస్ క్రింద ప్రతిపాదనలు పంపాలని ఆర్ అండ్ బీ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు.

సమావేశంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, ఈఈ సురేష్ బాబు, డిఈలు పాల్గొన్నారు.

## స్వీయ సత్ప్రవర్తన ద్వారానే అవినీతి నిర్మూలన

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 30 . పల్లె వెలుగు న్యూస్** ):అవినీతిని అంతమొందించే ప్రక్రియ స్వీయ సత్ప్రవర్తన ద్వారానే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఉద్ఘాటించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, విజిలెన్స్ ఇంచార్జ్ డిఎస్పి కృష్ణారెడ్డి, జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వారంలో భాగంగా ఈ సంవత్సరం అక్టోబర్ 28 నుండి నవంబర్ 3 తేదీ వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది దేశం యొక్క శ్రేయస్సు కోసం సమగ్రత, సంస్కృతి అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని... ఈ మూడు పదాలలో ఎంతో అంతర్లీనత దాగి ఉందని పౌరులలో స్వీయ సత్ప్రవర్తన అలవర్చుకొని అవినీతి రహిత సమాజానికి తోడ్పాటు అందించాలన్నారు. మన సత్ప్రవర్తన ద్వారానే అవినీతి నిర్మూలన సాధ్యపడుతుందన్నారు. అవినీతి వల్లే ప్రపంచంలో మన దేశాన్ని అత్యుత్తమ కేంద్రంగా ఎందుకు చూపించలేకపోయామో మనకు మనమే ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యం రకరకాలుగా గ్రౌండింగ్ చేయడం వల్ల ప్రభుత్వానికి కేజీకి 40/- రూపాయలు ఖర్చవుతుందని, ఈ బియ్యాన్ని సక్రమంగా వినియోగించుకోకుండా తక్కువ రేటుకు విక్రయించడం లాంటి వ్యత్యాసాలకు స్వస్తి పలికి సరి చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఉదహరించారు. అలాగే నకిలీ విత్తనాలు, రసాయనిక ఎరువులతో రైతులు రైతులనే మోసం చేసుకునే పరిస్థితులు నెలకొన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలతో సంబంధం లేకుండా అవినీతిని ప్రోత్సహిస్తూ పనులు చేయించుకునే పరిస్థితి నెల కొనిందన్నారు. ప్రతి సంస్థలో విజిలెన్స్ విభాగం ఉన్నప్పటికీ మన దృక్పథం మార్చుకోనంతవరకు అవినీతి కొనసాగుతూనే ఉంటుందన్నారు.జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలన గురించి విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహించుకోవడం దురదృష్టకరమన్నారు. అవినీతిపై భారత ప్రభుత్వం వారోత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ తెలిసి తెలిసి తప్పులు చేయడం జరుగుతోందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, అగ్నిమాపక అధికారి , డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రమణ, జిల్లా ఖజానా అధికారి లక్ష్మీదేవి, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొని అవినీతి నియంత్రణపై తమ అభిప్రాయాలను వెళ్ళబుచ్చారు. అంతకుముందు విజిలెన్స్ ఇన్చార్జి డిఎస్పి కృష్ణారెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవినీతి నియంత్రణపై అధికారులలో అవగాహన కల్పించారు.







# అవుకు మండలం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

**బనగానపల్లె. అక్టోబర్ 30 . పల్లె వెలుగు న్యూస్** ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి, ప్రభుత్వ అందిస్తోన్న సేవలు ప్రజలకు త్వరితగతిన చేరవేయడంతో పాటు, వారి నుంచి వచ్చే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు.. బుధవారం బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలం ఎంపీడీవో కార్యాలయంలో మంత్రి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలో అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు హజరయ్యి, స్థానిక చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి అతి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.గతంలో ఏదైనా అభివృద్ధి కార్యక్రమాలు అర్ధాంతరంగా నిలిచిపోతే, వాటిని తక్షణమే పూర్తి చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం మాదిరిగా కక్షపూరిత పాలన ఈ ప్రభుత్వంలో ఉండదని, అందరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని మండలంలోని ప్రజాప్రతినిధులకు మంత్రి సూచించారు. అదే సమయంలో అవుకు గ్రామంలోని ప్రజలు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దృష్టికి కొన్ని సమస్యలు తీసుకురాగా, వాటిపై స్పందించిన మంత్రి అక్కడిక్కడే ఎమ్మార్వో, ఎంపీడీవోలతో మాట్లాడి ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున అవుకు గ్రామ ప్రజలు సైతం హాజరవడం జరిగింది. ఈ కార్యక్రమానికి అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవోలతో పాటు ఆరోగ్య, వ్యవసాయ, నీటిపారుదల, ఆర్ %డ% బీ, గ్రామీణ నీటి సరఫరా, పంచాయితీ రాజ్ శాఖ, ఉపాధి హామీ తదితరుల శాఖల అధికారులు హాజరయ్యారు.

# జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు







## జిల్లా మంత్రులు, కలెక్టర్, ప్రజాప్రతినిధులు

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 30 . పల్లె వెలుగు న్యూస్** :చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా... భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా... విజయానికి ప్రతీకగా ప్రజలందరూ సమైక్యంగా ఈనెల 31న గురువారం జరుపుకునే దీపావళి పండుగ జిల్లాలోని ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ... రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాలు బుధవారం ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు కూడ ప్రజలందరూ దీపావళి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.మతాబులు, చిచ్చుబుడ్లు, కాకరవత్తుల వెలుగులతో జిల్లాలో ప్రతి ఇంట శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు. భారతీయ పురాణాల ప్రకారం లోకకంటకుడైన నరకాసురుడనే రాక్షసుని సంహరించిన ఆనందంలో... దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా చెడును త్యజించి మంచిని పెంచాలనే ఉద్దేశంతో ఇంటింటా దివ్య వెలుగుల దీపాలను వెలిగిస్తూ ఆనందోత్సాహాల మధ్య ప్రజలందరూ ఈ దీపావళి పండుగ జరుపుకుంటారన్నారు. టపాసులు కాల్చే సమయంలో పిల్లలు, పెద్దలు అందరూ తగు జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సాహాలతో దీపావళి పండుగను జరుపుకోవాలని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నాడు ఎన్నికల్లో మాట ఇచ్చాము మాట నెరవేర్చాము సీఎం చంద్రబాబు నాయుడు



**విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్** సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. దీపం-2 పథకానికి రాష్ట్రం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్-6 హామీల్లో భాగంగా ఇచ్చిన యేడాదికి 3 గ్యాస్ సిలిండర్ల పథకానికి ఖర్చయ్యే నిధులను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గ్యాస్ సరఫరా చేసే పెట్రోలియం సంస్థలకు అందజేశారు. బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాక్ లో హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కార్పొరేషన్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ సబ్సిడీ మొత్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు దీపం పథకం లబ్దిదారులు తెనాలి నుంచి బాలమ్మ, ఏలూరు నుంచి భవానీ, విజయవాడ నుంచి మంగతాయారు, సివిల్ సప్లై శాఖ అధికారులు, పెట్రోలియం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని హుండీ ఆదాయం రూ.30,23 లక్షలు..

**మహానంది అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్** మహానంది దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీ లెక్కింపు ద్వారా రూ.30,23,514 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ శ్రీ మహానందీశ్వర స్వామి,శ్రీ కామేశ్వరి అమ్మవారి హుండీలో పాటు,ఉభయ దేవాలయాల భక్తులు 50 రోజులపాటు సమర్పించిన హుండీ కానుకలను ఆలయ ప్రాంగణంలోని అభిషేక మండపంలో సిబ్బందితో లెక్కించామన్నారు. ఉభయ దేవాలయాల హుండీల ద్వారా రూ.29,28,740, అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.78,712 ,గోసంరక్షణ ద్వారా రూ.16,062 వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖా నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సి.సురేఖ,మహానంది దేవస్థానం ఏఈఓ మధు,టెంపుల్ ఇన్స్పెక్టర్లు,ఆలయ అర్చకులు,సిబ్బంది,ఏజెన్సీ వర్కర్స్, భ్రమరాంబిక,తిరుమల బాలాజీ,బాలాజీ సేవా సమితి సేవకులు తదితరులు పాల్గొన్నారు.



# బోర్డు బిల్లును రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలి




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 30 . పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల జిల్లా పార్లమెంట్లో ఒక బోర్డు బిల్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ ఎండీ యూనుస్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరుతున్నాము.ఇటీవల అనేక ప్రజా సంఘాలు ముఖ్యంగా మైనార్టీ సంఘాలు వక్ఫ్ బోర్డు సవరణ చట్టం గురించి దానిని వ్యతిరేకించాలని అనేక సభలు సమావేశాలు ఏర్పాటు చేసి తీర్మానాలు చేయబోతున్నాయి. ఇప్పటికే కొన్ని సంఘాలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న ఈ సవరణ బిల్లు చట్టంగా రాకుండా ఉండాలంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యతిరేకించడం ఏకైక మార్గం. దానిని దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలు రూపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రధానంగా తెలుగుదేశం పార్టీ పైన ముఖ్యమంత్రి పైన ఒత్తిడి తీసుకుని వచ్చి వారు బహిరంగంగా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును పార్లమెంట్లో వ్యతిరేకిస్తామని బహిరంగ ప్రకటన చేసే విధంగా కృషి చేయాలి. అంతే తప్ప మనం ఎన్ని కార్యక్రమాలు ఎన్ని రౌండ్ టేబుల్ సమావేశాలు పెట్టుకున్నా ఎటువంటి ప్రయోజనం లేదు. వక్ఫ్ ఆస్తులను కాపాడాలని మైనార్టీ సంఘాలు కోరుతూనే ఉన్నాయి.కానీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం వలన ఆక్రమణలు మరింత పెరుగుతున్నాయి తప్ప ఆక్రమణలకు చిత్తశుద్ధిగా అడ్డుకోవటానికి ఏ ప్రభుత్వం కృషి చేసింది లేదు. ఆక్రమణలకు అధికారులే అండదండలిస్తున్నారని బహిరంగంగా చెప్పుకుంటున్నారు ఇది వాస్తవం. కాబట్టి రాష్ట్ర విభజన జరిగినా నాటి నుండి వక్ఫ్ బోర్డు అధికారుల పనితీరు పైన ఆస్తుల అక్రమణాల పైన బోర్డుపై వస్తున్న ఆరోపణలు పైన సమగ్రమైన విచారణ చేయవలసిన అవసరం ఉంది. దీని గురించి ఎన్ని సంఘాలు ఎన్ని సార్లు ప్రభుత్వాలకు విన్నవించుకున్న ఎటువంటి ప్రయోజనం కనిపించుటలేదు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా న్యాయ విచారణ జరిగే విధంగా కృషి చేయాలని కొన్ని సంఘాలు భావిస్తున్నాయి. అప్పుడు గాని సమగ్రమైన విచారణ జరగదు. దీనికి ముస్లిం మేధావులు ఉద్యమకారులు సహకరించవలసిందిగా ప్రార్థిస్తున్నాను. త్వరలోనే సమగ్రమైన కార్యాచరణతో మీ ముందుకు వస్తాం మీరు మనస్ఫూర్తిగా సహకరించండి. మన సమస్యల పరిష్కారానికి అందరం కలిసి కృషి చేయాల్సిందిగా ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఎస్ ఎండీ యూనుస్ అన్నారు.

# ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

## స్వీప్ పై విద్యార్థులకు అవగాహన,

**ఆత్మకూరు అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని డిప్యూటీ తాహ శీల్దార్ రవణమ్మ, అకాడమిక్ డైరెక్టర్ సాయి ప్రణీత్ నోడల్ అధికారి శ్రీకాంత్ రెడ్డిలు అన్నారు, బుధవారం పట్టణంలోని ఎస్వి డిగ్రీ కళాశాలలో ఓటు నమోదు కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కుని, ఓటు ద్వారా దేశానికి అవసరమైన సరైన పాలకొన్ని ఎన్నుకొనే అవకాశం ఉంటుందన్నారు, ఓటు హక్కు ప్రతి పౌరుడికి తప్పని సరిఅని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు, ఏ విధంగా నమోదు చేసుకోవాలో ఓటు విలువపై విద్యార్థులకువివరించామన్నారు, ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొంది దేశ భవిష్యత్తులో కాపాడడంతో భాగస్వాములు కావాలని కోరారు,ఈకార్యక్రమంలోసీనియర్ అసిస్టెంట్ రమణ, ఎన్ టి ఓ హుస్సేన్ బాబు, తదితరులు పాల్గొన్నారు,




## ఆర్ఎంపీ వైద్యులు కొండయ్యకు నివాళులు అర్పించిన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 30 .పల్లె వెలుగు న్యూస్** ఇటీవల కొలిమిగుండ్ల మండలం బెలూము గ్రామంలో దారుణ హత్యకు గురైన ఆర్ఎంపీ వైద్యులు కొండయ్యకు గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.స్థానిక నంద్యాల పట్టణంలోని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం పట్టణ కార్యాలయంలో పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బెలుము కొండయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి కొండయ్య అమర్ రహే అని నినాదాలు చేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి దస్తగిరి పర్ల, రాష్ట్ర నాయకులు నాగేశ్వరావు జిల్లా నాయకులు రమేష్ రావు మద్దిలేటి యాకూబ్ బాలుడు ఆళ్లగడ్డ వెంకటేశ్వర్లు బండి ఆత్మకూరు షరీఫ్ వెలుగోడు నాగశేషులు యాలూరు బైపురెడ్డి నయుం సుబ్బరాయుడు విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి దస్తగిరి మాట్లాడుతూ రాత్రనక పగలనక పల్లె అయినా పట్టణమైన ఊరైన కొండైన అహోరాత్రులు పేద ప్రజలు పల్లె ప్రజలే తమ తల్లిదండ్రులుగా భావించి ప్రాథమిక వైద్యం అందజేస్తున్న గ్రామీణ వైద్యులకు ఇలా జరగడం చాలా బాధాకరమైన విషయమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం ప్రకటించారు.



## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి




**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 30 .పల్లె వెలుగు న్యూస్** ఆళ్లగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా.సుదారాణి అధ్యక్షతన వైస్ ప్రిన్సిపాల్ డా.గంగన్న ఆధ్వర్యంలో రాష్ట్రీయ వక్తా దివాస్ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు, కళాశాల లో ఘనంగా నిర్వహించారు.దీనిని పురస్కరించుకొని జాతీయ సమైక్యత,సమగ్రతలో సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క పాత్ర గురించి విద్యార్థులకు వ్యాసరచన, డిబేట్, సెమినార్ నిర్వహించారు. అనంతరం కళాశాల నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాగ మస్తానయ్య, డా.రాజు, డా.వెంకట సబ్బయ్య, డా. జయచంద్ర, ?స్వరూప , సిబ్బంది పాల్గొన్నారు.

## నన్నారి మొక్కల సాగు తోనే..... చెంచుల అభివృద్ధి... ఐటిడిఏ, పి ఓ

**చెంచులకు ఉచితంగా నన్నారి మొక్కలు పంపిణీ,**

**పకృతి వ్యవసాయ పద్ధతి పై వివరించిన ఆర్ వై ఎస్ ఎస్ ఎస్సార్పి నాగేంద్ర గౌడ్,**

**ఆత్మకూరు అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్** చెంచులు నన్నారి మొక్కల పెంపకాన్ని చేపడితే అధిక లాభాలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని ఐటిడిఏ పిఓ సురేష్ కుమార్ అన్నారు, బుధవారం మండల పరిధిలోని బైర్లూటి చెంచుగూడెం లో ఐటిడిఏ ద్వారా చేపట్టిన నర్సరీని పి ఓ పరిశీలించిచెంచులకుఉచితంగా నన్నారి మొక్కలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా పిఓమాట్లాడుతూ చెంచులకు ఎకరాకు పదివేల మొక్కలు ప్రకారం 30, మంది రైతులకు ఐటీడీఏ ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందని వాటిని మూడు సంవత్సరాల పాటు జాగ్రత్తగాకాపాడుకోవాలన్నారు, నన్నారి మొక్కలను జాగ్రత్తగా పెంచితే మూడు సంవత్సరాల కాలంలో దాదాపు 10, లక్షల వరకు ఆదాయం పొందవచ్చన్నారు, ఇద్దరు మహిళ రైతులకు నన్నారి మొక్కలను పంపిణీ చేయడం జరిగిందన్నారు, ఐటీడీఏ అందించే నన్నారే మొక్కల పెంపకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు, అనంతరం ప్రాజెక్టు హార్టికల్చర్ అధికారి ధనుంజయ మాట్లాడుతూ నన్నారి మొక్కలను ఎలా సాగు చేయాలో వివరించడంతో పాటు మూడు సంవత్సరాల పాటు సలహాలు సూచనలు ఇస్తూ నన్నారి మొక్కల సాగుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు, ఆర్ వై ఎస్ ఎస్ ఎసార్పి మాట్లాడుతూ గిరిజన గూడేల్లో ఆర్ వై ఎస్ ఎస్. ప్రోత్సాహం సహకారంతో చేపట్టిన పకృతి వ్యవసాయంపై రైతులతో పాటు పిఓ ప్రాజెక్ట్ హార్టికల్చర్ అధికారులకు వివరించడం జరిగిందన్నారు, పకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన ఏ పంటకైనా మార్కెట్లో మంచి ధర ఉండడంతో పాటు గిరాకి కూడా పెరుగుతుందన్నారు, గూడేలలొ పకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించడంతోపాటు వీటివల్ల చెంచులు ఏ విధంగా ఆర్థికంగా బలపడ్డారోవివరించామన్నారు, ప్రతి ఒక్కరు పకృతి వ్యవసాయం వైపు ముక్కు చూపాలని అందుకు తమ సంస్థ ద్వారా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు, ఈ కార్యక్రమంలో ఏపీ డి కేజీ నాయక్, ఎన్ ఎఫ్ ఏ నాగరాజు, వెలుగు సిసి లు యూసూఫ్ స్వర్ణ రమేష్ నాయక్ విజయ్ కుమార్ నాయక్ ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో నాగార్జున, చెంచు రైతులుతదితరులు పాల్గొన్నారు,



## నరసింహానంద్ సరస్వతి పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### -జేపీసీ కన్వీనర్ బీరువాల భాష అలియాస్ హుస్సేన్ వలి



**ఆళ్లగడ్డ ప్రతినిధి. అక్టోబర్ 30 . పల్లె వెలుగు న్యూస్** :ప్రపంచ శాంతి ప్రదాత జగత్ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అనుచిత వ్యాఖ్యలు చేసి హిందూ, ముస్లింల మధ్య చిచ్చు పెట్టాలని ప్రయత్నం చేసిన మతోన్మాది నరసింహానంద్ సరస్వతి పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ బుధవారం ఆళ్లగడ్డ జేపీసీ కన్వీనర్ బీరువాల భాష అలియాస్ హుస్సేన్ వలి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ డి.ఎస్.పి రవికుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ జేపీసీ కన్వీనర్ బీరువాల భాష మాట్లాడుతూ సెక్యులర్ దేశమైన భారత దేశంలో మతోన్మాదులకు స్థానం లేదని మతోన్మాదులు ఉగ్రవాదులతో సమానమని ఉగ్రవాదులు ఏ జాతికి ఏ మతానికి సంబంధించిన వారు కారనీ అభిప్రాయం వ్యక్తం చేశారు. హిందూ, ముస్లింల మధ్య ఐక్యతను దెబ్బతీసేలా ప్రసంగించే వారు మానవులలోనే చేరిక కారని అన్నారు. ఇదే విషయంపై ఆళ్లగడ్డ డి.ఎస్.పి కి వివరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి ముస్లింల మనోభావాలను దెబ్బతీసిన యూపీ రాష్ట్రంలోని ఘజియాబాద్ కు చెందిన మతోన్మాది నరసింహ నందు సరస్వతి పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అతడి వ్యాఖ్యలతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరులు మానసికంగా కృంగిపోయి, మనోభావాలు దెబ్బతిని ఆగ్రహావేశాలకు గురై ఉన్నారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలకు స్వాంతన చేకూర్చాలని డీఎస్పీని బీరువాళ్ళ భాష కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన డి.ఎస్.పి రవికుమార్ ఈ ఫిర్యాదు పై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ జేపీసీ సభ్యులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ జేపీసీ సభ్యులు గౌస్ పీర్ ,మసీఉల్లా అబ్దుల్ ఖాదర్ తదితర సభ్యులతో పాటు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

## బాణాసంచా దుకాణాలకు అనుమతులు తప్పనిసరి - ఎస్ఐ రమేష్ రెడ్డి.



**పల్లె వెలుగు న్యూస్ : /చాగలమర్రి న్యూస్ :** బాణాసంచా దుకాణాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని చాగలమర్రి మండల ఎస్ఐ రమేష్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దుకాణాల వద్ద నిబంధనలు పక్కాగా పాటించాలనీ సూచించారు. నివాసాలు, రద్దీ కూడళ్లలో దుకాణాల ఏర్పాటు చెస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.చాగలమర్రి గ్రామంలో పలు బాణసంచ దుకాణాల్లో లైసెన్స్ ను చెకింగ్ చేశారు.లైసెన్స్ పొందిన వారు మాత్రమే బాణసంచా విక్రయాలు జరపాలన్నారు. ప్రతి దుకాణం వద్ద అగ్ని నిరోధిక సిలిండర్లు , ఇసుక , నీరు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అదే విధంగా సుప్రీం కోర్టు , హైకోర్టు , ప్రభుత్వం జారీ చేసిన విధి విధానాలకు అనుగుణంగా దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలనీ , ప్రజలందరూ కూడా భద్రతా చర్యలు పాటిస్తూ ఆనందోత్సాహలతో దీపావళీ పండుగ జరుపుకోవాలనీ, కాలుష్య , శబ్దరహిత గ్రీన్ దీపావళి నిర్వహించుకోవాలన్నారు.

ప్రజలకు పోలీసు శాఖ తరపున ముందుగా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## శ్రీశైల దేవస్థానం లో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలం. అక్టోబర్ 30 . పల్లె వెలుగు న్యూస్** ::శ్రీశైలం దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) బుధవారం శ్రీనివాస భజన బృందం, విజయవాడ వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కార్యనిర్వహణాధికారి చంద్ర శేఖర్ రెడ్డి తెలిపారు.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద బుధవారం సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో శ్రీశైలం శివమయం, కరుణించరా శంకరా, శివశివశంకరా, శంభోశంభో, లింగాష్టకం, ఓంకార రూపిణి మొదలైన భజన గీతాలను పత్తి ప్రమీలరాణి, కొండా ధనలక్ష్మి, దుర్గారాణి, సరిత, పద్మావతి, అనురాధ, భద్రకాళి, సత్యవతి, స్వాతి అరుణాదేవి, భాస్కరమ్మ, సామ్రాజ్యలక్ష్మి రాంబాబు కోటేశ్వరరావు తదితరులు ఆలాపించనున్నారు. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.




# బాల అకాడమీ పాఠశాలలో ఘనంగా ముందస్తు దీపావళి సంబరాలు





**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 30 .పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల పట్టణంలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో బుధవారం రోజున ముందస్తు దీపావళి కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది.ముందుగా లక్ష్మీ పూజ చేసి దీపాలను వెలిగించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ,ప్రిన్సిపల్ మాధవీలత మాట్లాడుతూ నరకాసురుని వధించి నరులందరి జీవితాలలో వెలుగును నింపిన మాత సత్య శౌర్యానికి చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి అని సీతారాములు అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భం అని అజ్ఞానం అనే చీకటిని పారద్రోలి మనందరి జీవితాలలో వెలుగులు నింపేది దీపావళి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు అష్టలక్ష్ములుగా సంప్ర దాయమైన వేషాలంకరణలతో అందరినీ అబ్బుర పరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సౌత్ జోన్ చైర్మన్గా జే రత్నరాజు

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సౌత్ జోన్ చైర్మన్గా జె రత్నరాజుఎన్నిక చేసినట్లు ఫౌండర్ ఓంకార్ ఒక ప్రకటనలో తెలిపారు. జే రత్నరాజు 2021 ఐ హెచ్ ఆర్ పి సి లో జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు అనంతరం 2023 ఆయన సేవలు గుర్తించి అవార్డు అందజేశారు తిరిగి ఈనెల 29న సౌత్ జోన్ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు . నూతనంగా హ్యూమన్ రైట్స్ సౌత్ జోన్ చైర్మన్గా ఎన్నికైన జె రత్నరాజుమాట్లాడుతూ “వాయిస్ ఫర్ వాయిస్ లెస్ పీపుల్ “అనే నినాదంతో సమస్యలతో ఉన్నవారికి వారికి తోడుగా గొంతు కలిపి వారికి న్యాయం జరిగేలాగా సహాయపడటకు సిద్ధంగా ఉన్నామన్నారు మానవ హక్కులకు భంగం కలగకుండా ఒకరిని ఒకరు గౌరవించుకుని సమస్యలు పరిష్కరించుకోవాలి. అంతేకాకుండా భారత రాజ్యాంగం నందు పొందుపరిచిన మానవ హక్కులు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.

అప్పుడే మంచి మానవ సంబంధాలు పెరిగి నైతికంగా అభివృద్ధి చెందుతామన్నారు తనకు హ్యూమన్ రైట్స్ సౌత్ జోన్ చైర్మన్గా నియమించిన వ్యవస్థాపకుడు ఓంకార్ కి కృతజ్ఞతలు తెలుపుతూ హ్యూమన్ రైట్స్ తో అవసరం ఉన్నవారు ఈ నెంబర్ కి ఫోన్ చేయండి 09849969671..

న్యాయపరంగా సేవలు అందించుటకు సిద్ధంగా ఉన్నామని హ్యూమన్ రైట్స్ సౌత్ జోన్ చైర్మన్ రత్నరాజు తెలిపారు.





## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలం అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్** లోక కల్యాణం కోసం దేవస్థానం (30.10.2024) ఉదయం సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది.

కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా (సర్కారి సేవగా) వారికి నిర్వహించబడుతున్నాయి.

ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.

వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది.

కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## విద్యారంగంపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలి ..



### భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ

**కొత్తపల్లి: అక్టోబర్ 30పల్లె వెలుగు న్యూస్** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు కే దినేష్ కుమార్ జిల్లా నాయకులు సాయి ప్రశాంత్ డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న తహసిల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. కొత్తపల్లి మండలంలో గోకవరం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని కాంపౌండ్ వాల్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎదురుపాడు ఎంపీపీ స్కూల్ కి సీసీ రోడ్డు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని గత ఐదు సంవత్సరాలు విద్యా రంగంలోని అవలంబించిన విధానాలు విద్యారంగంలో చీడ పురుగు లాగా వెంటాడుతున్నాయి. తాము అధికారంలోకి వచ్చి వంద రోజుల్లోనే ప్రక్షాళన చేసే బాధ్యత నేను తీసుకుంటానని ఇవ్వగలం పాదయాత్రలో నేటి విద్యాశాఖ మంత్రి హామీలు ఇచ్చారు అని వారు అన్నారు.అధికారంలోకి వచ్చి 100 రోజులు అవుతున్న విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఊసే లేదని వారు అన్నారు. తల్లికి వందనం పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ పై ఇచ్చిన హామీలు అమల్లో స్పష్టత లేదు అన్నారు. ఈ హామీల అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు .అదేవిధంగా గత ప్రభుత్వం విద్యా దీవెన వసతి దీవెన నిధులు రూపాయలు 3480 కోట్ల రూపాయలు పెండింగ్ లో వచ్చింది. దీనివలన చదువులు పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం పడరాని పాటలు పడుతున్నారని చివరికి అప్పులు చేసి కాలేజీల వద్ద నుండి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని వారు అన్నారు.ఏ ప్రభుత్వమైనా బకాయిలు ఉంచితే నూతన ప్రభుత



## పొలం పిలుస్తుంది కార్యక్రమం



కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి మహేష్ అధ్యక్షతన పొ లం పిలుస్తోంది కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బి ఆంజనేయ సార్ గారు హాజరు కావడం జరిగినది. ఈ కార్యక్రమం నందు %ూఝు% గారు రైతులకు వ్యవసాయంలో తగు సూచనలు ఇవ్వడం జరిగినది

1. మినుము విత్తనం వేసేటప్పుడు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేయాలని వ్యవసాయ శాఖ ద్వారా ట్రైకోడెర్మా విరిడి ఇస్తున్నామని కేజీ విత్తనానికి 10 గ్రాముల చొప్పున కలుపుకొని విత్తన శుద్ధి చేయడం వలన భూమి ద్వారా సంక్రమించే తెగుళ్లను నివారించవచ్చని చెప్పడం జరిగింది

2. అలాగే మినుము పంటలో చుట్టూ జొన్న పంట రక్షక పంటగా వల్ల రసం పీల్చే పురుగు ఉధృతి తగ్గుతుందని చెప్పడం జరిగింది,ఎర పంటగా మధ్యలో అక్కడక్కడ ఆముదం మొక్కలను వేసుకోవాలని రైతులకు సూచించడం జరిగింది.3. అలాగే ఎకరాకు 20 నుంచి 25 చొప్పున పసుపు,నీలం రంగు జిగురు అట్టలు ఉంచాలని చెప్పడం జరిగింది4. మినుము పంటలో మొదటి దశలో వేప నూనె స్ప్రే చేయడం వల్ల పురుగు ఉధృతి తగ్గించవచ్చును.. కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# నీటి వనరులు ,నీటి పరివాహక ప్రాంతాలు ఆక్రమణలకు గురికారాదు..



**జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య...**

అక్టోబర్ పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......... జిల్లాలోని నీటి వనరులు మరియు నీటి పరివహక ప్రాంతాలు ఎట్టి పరిస్థితుల్లో ఆక్రమణలకు గురికారాదని మరియు ఆక్రమించబడిన వాటిని విడుదల చేయించాలి అని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో రెవిన్యూ , ఇరిగేషన్ , మున్సిపల్ మరియు సర్వే మొదలగు సంబంధిత అధికారుల తో జిల్లా జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించి నదులు , వంకలు , కెనాల్ మొదలగు నీటి వనరులు మరియు నీటి పరివాహక ప్రాంతాల లో జరిగిన ఆక్రమణలు వాటిపై తీసుకున్న చర్యల గురించి సమీక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు జారీ చేశారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రత్యక్షంగా ఈ ఆక్రమణలపై నివేదిక కోరుతున్నారని , ఈ విషయంపై సీసీ ఎల్ ఏ తగు ఆదేశాలు ఇచ్చారని వాటి ప్రకారం అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.నీటి వనరులు ఆక్రమణలకు గురి అయినప్పుడు జరిగే విపత్తు ఏ విధంగా ఉంటున్నది అన్న విషయం ఈ మధ్య జరిగిన విజయవాడ మరియు అనంతపురం లలో జరిగిన సంఘటనలు ఉదాహరణలుగా ఉన్నాయని , ఎంత తీవ్ర నష్టం జరిగింది అన్న విషయం అందరికీ తెలుసునని కావున మన భావితరాలు ఈ సమస్యలను ఎదుర్కొనకుండా ఉండాలంటే నీటి వనరులు , నీటి పరివాహక ప్రాంతాల ఆక్రమణ జరగకుండా చూడవలసిన బాధ్యత మనందరి మీద ఉందని అందుకు అందరూ కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య సూచించారు.కర్నూలు లో హంద్రీ నదీ పరివాహక ప్రాంతంలో ఆక్రమణలు జరిగి ఉన్నాయి అని, వీటిని గుర్తించడానికి ఇరిగేషన్ , రెవెన్యూ , మున్సిపల్ మరియు సర్వే అధికారులు సమిష్టిగా కృషిచేసి ఐదు టీములు ఏర్పాటు చేసుకొని ఫీల్డ్ సర్వే , సోషియో ఎకనామిక్ సర్వే , ఎన్యుమరేషన్ మరియు స్టోన్ ప్లాంటేషన్ చేసుకుని నదిలో బఫర్ జోన్ ని ఏర్పాటు చేసే కార్యక్రమం ఒక నెల రోజులలో పూర్తిచేసుకుని ఆక్రమణలకు గురి అయిన వారికి సెక్షన్ 7 క్రింద నోటీసులు అందజేసి ఆక్రమణలు విడిపించాలని ఆదేశించారు. సోషియో ఎకనామిక్ సర్వే ప్రకారం వారికి రిహాబిలిటేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకునే విధంగా సర్వేలు ఉండాలని కోరారు.అదేవిధంగా పత్తికొండ , కోడుమూరు , ఆదోని , కోసిగి , గోనెగండ్ల , ఎమ్మిగనూరు మొదలగు మండలాలలో కూడా పై విధమైన సర్వేలు నవంబర్ 15 లోపల నిర్వహించి నీటి పరివాహక మరియు నీటి వనరుల కు బఫర్ జోన్లు



ఏర్పాటు చేసి స్టోన్స్ ప్లాంటేషన్ చేసి సెక్షన్ 7 క్రింద నోటీసులు అందించి ఆక్రమణ తొలగించి భావితరాలకు ఇబ్బందులు లేకుండా చూడవలసిందిగా ఆదేశించారు. బాధితులకు రిహబిలిటేషన్ కూడా కల్పించే చర్యలు ఉండాలని సూచించారు.

ఈ సమావేశానికి డిఆర్ఓ సి. వెంకటనారాయణమ్మ , కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్ , ఇరిగేషన్ ఎస్సీ బాలచంద్రారెడ్డి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణరెడ్డి , కల్లూరు తాహాశిల్దారు ఆంజనేయులు , కర్నూలు అర్బన్ తాహాశిల్దారు వెంకటలక్ష్మి , ఎడి సర్వే ముని కన్నన్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశానికి ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ,పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశము లో పాల్గొని జాయింట్ కలెక్టర్ కు వివరాలు తెలియజేశారు.

## రైతులు విచక్షణారహితంగా పురుగుమందులు వాడరాదు




మహానంది అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్ రైతులు విచక్షణారహితంగా పురుగుమందులు వాడరాదని మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు.మహానంది మండలంలోని మహానంది చెంచులక్ష్మి గూడెం,మసీదుపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.అనంతరం వరి పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వరి పంటలో సింథటిక్ పైరిత్రాయిడ్ మందులను పిచికారి చేస్తే,సుడిదోమ ఉధృతి ఎక్కువ అవుతుందన్నారు.నత్రజని ఎరువులు వాడటం వలన కూడా సుడిదోమ తీవ్రత పెరుగుతుందని తెలిపారు.పాము పొడ తెగులు ఉధృతి ఎక్కువగా ఉందని,నివారణకు లీటర్ నీటికి రెండు మిల్లీలీటర్లు హెక్సాకోనజోల్ లేదా రెండు మిల్లీలీటర్లు వాలిడా మైసిన్ లేదా ఒక మిల్లి లీటర్ ప్రోపికోనజోల్ లేదా ఒక మిల్లి లీటర్ అజాక్సిస్ట్రోబిన్ తెగులు మందును పిచికారి చేయాలని రైతులకు తెలిపారు.వరి పంటలో ఆకు ముడత ఉధృతి ఎక్కువగా ఉందని,దీని నివారణకు ఇండక్సా కార్బ్ మందును ఒక మిల్లి లీటరు ఒక లీటర్ నీటికి లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ మందును రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా క్లోరాంత్రినిలిప్రోలు 0.3 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి లేదా కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ ఫోర్ జి గుళికలు ఎకరాకు 8 కిలోలు చేసుకోవాలన్నారు.అగ్గి తెగులు నివారణకు గట్ల మీద కలుపును పూర్తిగా తీసివేయాలని,ముందు జాగ్రత్తగా సుడోమోనాస్ ఫ్లోరోసెన్స్ అనే జీవ శిలీంద్ర నాశినిని పిచికారి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాసరెడ్డి,వీఆర్వో నరసింహులు,గ్రామ వ్యవసాయ సహాయకులు వసుంధర,విష్ణువర్ధన్ రెడ్డి,గ్రామ రైతులు పాల్గొన్నారు.



## స్కాలర్స్ హై స్కూల్ దీపావళి వేడుకలు.



నందికొట్కూరు అక్టోబర్ 30( పల్లె వెలుగు న్యూస్ ) నందికొట్కూరు పట్టణంలో ఉన్న స్కాలర్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు కరస్పాండెంట్ కాలూరి లక్ష్మి, మరియు శివప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి దీపాలు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాలూరి లక్ష్మి శివప్రసాద్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా బాణసంచా కాల్చి దీపావళి వేడుకలను జరుపుకుంటారన్నారు. ఇంట్లో ప్రతికూల శక్తులను తొలగించి నూతన వెలుగులు తీసుకొచ్చే గొప్ప పండుగనే దీపావళి పండగని ప్రతి ఇంటిలోనే నూతన వెలుగులతో సుఖ సంతోషాలు కలగాలని వారు ఆకాంక్షించారు.


## చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పండుగ



మహానంది అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్ మహానంది మండలం అబ్బీపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అంగన్వాడీ టీచర్ చంద్రలీల ఆధ్వర్యంలో దీపాలు వెలిగించి,కాకర పూలు కాలుస్తూ,పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ దీపావళి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషాల మధ్య నిర్వహించుకోవాలని తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ అన్నారు.ఇంట్లోని ప్రతికూల శక్తులను తొలగించి,నూతన వెలుగులు తీసుకొచ్చే గొప్ప పండుగ అన్నారు.చిన్నారులు ఉత్సాహంగా ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



## దీపావళి శుభాకాంక్షలు



## ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు "ఎస్సీ వర్గీకరణ" అమలు చేయాలి.

**16న మందకృష్ణ మాదిగ కర్నూల్ జిల్లా పర్యటన.**

**తాలూకా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ప్రేమ్ రాజ్ మాదిగ, కో కన్వీనర్ ప్రసాద్ మాదిగ.**




నందికొట్కూరు అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్ మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్సీల్లో ఏబిసిడి వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగ మాదిగ ఉప కులాలల ప్రజలు తమ భవిష్యత్తుకు న్యాయస్థానం ఇచ్చిన గొప్ప తీర్పుని అలాంటి తీర్పును గౌరవించి రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని, సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేసి నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ తాలూకా కన్వీనర్ ప్రేమ్ రాజు మాదిగ, కో కన్వీనర్ ప్రసాద్ మాదిగలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు విజ్జి మాదిగ, అధ్యక్షతన తాలూకా కన్వీనర్ ప్రేమ్ రాజు మాదిగ, కోకన్వీనర్ ప్రసాద్ మాదిగల ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు ప్రేమ్ రాజు మాదిగ, ప్రసాద్ మాదిగ,విజ్జి మాదిగలు మాట్లాడుతూ దేశంలో అట్టడుగు వర్గాలైన ఎస్సీలలో మాదిగ మాదిగ ఉప కులాలు ఎంతో ఆర్థిక వెనుకబాటుతనానికి గురై ప్రభుత్వ పరంగా ఎన్నో అవకాశాలను కోల్పోయినటువంటి పరిస్థితులు అనేకంగా ఉన్నాయన్నారు. జాతి ప్రజలు అట్టడుగు స్థాయిలో అన్ని అవకాశాలు కోల్పోతున్న సందర్భంలో ఎస్సీలలో ఉమ్మడి ఎస్సీ వర్గీకరణలో మాదిగ మాదిగ ఉపకులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ జాతి ప్రజల భవిష్యత్తు కోసం యుద్ధంలో సైనికుడు వలె పోరు చేసిన గొప్ప నేత సామాజిక ఉద్యమ నేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన చేసిన ఉద్యమ పోరాటమే నేడు ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసేలా వారి నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మరో భవిష్యత్ ఉద్యమ కార్యచరణకై అక్టోబర్ 16వ తేదీన మందకృష్ణ మాదిగ కర్నూలు జిల్లాకు రావడం జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ పట్ల ఆయనకున్న నిబద్ధతను వారు కొనియాడారు. ఆనాడు రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి ఎంతోమంది మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలకు మేలు జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు. నేను కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి విద్య వైద్య ఉద్యోగ రంగాలలో తమ జాతి ప్రజలు నష్టపోకుండా ఉద్యోగాల నోటిఫికేషన్ వెలుపడక ముందే ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాదిగ ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు. కర్నూలు జిల్లాలో పర్యటించే మందకృష్ణ మాదిగ పర్యటనను ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నిమ్మకాయల మోహన్, కళాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు బొల్లెద్దుల విక్రమ్ తెలుగు యువత నాయకులు ప్రేమ్ కుమార్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అడివప్ప, రాము తదితరులు పాల్గొన్నారు.

## సున్నిపెంట కు చెందిన బండారు జలదుర్గ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం



శ్రీశైలంఅక్టోబర్ 30వ పల్లె వెలుగు న్యూస్ నంద్యాల జిల్లా, సుండిపెంటకు చెందిన బండారు జలదుర్గ అనే మహిళ ఇటుకల మాబు కుమారుడు సైసా అనే వ్యక్తి నన్ను వివాహం చేసుకుంటానని చెప్పి మరో మహిళతో వివాహం కుదుర్చుకున్నాడని తెలిసిన వెంటనే ఆ మహిళ సున్నిపెంట వైయస్సార్ విగ్రహం మీదకు ఎక్కి పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ఈ సందర్భంగా సున్నిపెంట పోలీసుల చొరవ తో తృటిలో ప్రాణాపాయం తప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఆ మహిళను వివరణ కోరగా నన్ను ఇటికల మాబు కుమారుడు సైసా అనే వ్యక్తి నన్ను పెళ్లి చేసుకుంటానని పదేపదే చెప్పి ఇప్పుడు వేరే మహిళతో వివాహం కుదుర్చుకున్నాడని మనస్థాపం చెంది నేను ఈ అఘాయిత్యానికిపాల్పడడం జరిగింది. అంతేకాకుండా కొందరు వ్యక్తులు సైసా తో చేతులు కలిపి నన్ను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని మీడియా ముందుకు గతంలో తెలపడం కూడా జరిగింది., నాకు జరిగిన అన్యాయాన్ని గౌర పెద్దలు తూ జిల్లా ఎస్పీ గారు మహిళ కమిషనర్ వారు నాకు తగు న్యాయం చేకూర్చగలరని అని వేడుకుంటున్నామని మీడియా పరంగా చెప్పడం జరిగింది?

## దీపావళి శుభాకాంక్షలు చెప్పిన పవన్ కల్యాణ్

**క్రాకర్స్ జాగ్రత్తగా పేల్చాలని సూచన**

**దీపావళి అంటే దీపకాంతితో పాటు బాణసంచా ఉంటుందన్న డిప్యూటీ సీఎం**

**అజాగ్రత్తగా... నిర్లక్ష్యంగా ఉంటే కాళరాత్రిగా మారుతుందని హెచ్చరిక**

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సకలజనులకు దీపావళి శుభాకాంక్షలు చెప్పారు. క్రాకర్స్ జాగ్రత్తగా పేల్చాలని కూడా సూచనలు చేశారు. ప్రజలకు పలు సూచనలు చేస్తూ ఆయన శుభాకాంక్షలు చెప్పారు.

జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి దీపావళి... దీపాన్ని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి, ఆనందానికి, నవ్వుకు, సజ్జనత్వానికి, సద్గుణ సంపత్తికి ప్రతీకగా భావిస్తామని పేర్కొన్నారు. ఇలాంటి దీపావళి సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు అంటూ పేర్కొన్నారు.

దీపావళి అంటే దీపాల శోభతో పాటు బాణసంచా ఉంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అయితే జాగ్రత్తలు పాటిస్తే దీపావళి నిజంగా నయనానందకరంగా... మనస్సులో గుర్తుండి పోతుందన్నారు. కొద్దిగా అజాగ్రత్తతోనో ,... నిర్లక్ష్యంగానో టపాకాయలు పేలిస్తే అది కాళరాత్రిగా మారుతుందని హెచ్చరించారు.

ప్రతి సంవత్సరం దీపావళి పండుగ తర్వాత పలువురు బాణసంచా గాయాలతో ఆసుపత్రిపాలు కావడం మనం చూస్తూనే ఉంటామని, కాబట్టి పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనాదిగా జరుపుకుంటున్న ఈ దీపావళి అందరికీ శుభాలను కలిగించి... ఆనందం... ఆరోగ్యం ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు.

## అలగనూరు రిజర్వాయర్ గండి పూర్చకపోతే ఆందోళన తప్పదు .

**పెండింగ్ ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలి.**

**సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వల్లే వైసిపి ఓటమి..**

**అలగనూరు రిజర్వాయర్ పరిశీలనలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు**

నందికొట్కూరు /మిడ్తూరు అక్టోబర్ 30 పల్లె వెలుగు న్యూస్ )రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను తక్షణమే అధికార టిడిపి ప్రభుత్వం పూర్తి చేయాలని గత ప్రభుత్వం రైతాంగ సమస్యల పట్ల సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ పట్ల పూర్తిగా పట్టించుకోకపోవడం వల్ల ఓటమి తప్పలేదని, అలాంటి తప్పు ఈ ప్రభుత్వం చేయకుండా అలగనూరు రిజర్వాయర్ గండి ని తక్షణమే పూర్తి చేయాలని,రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ప్రభుత్వాని డిమాండ్ చేశారు . బుధవారం అలగనూరు రిజర్వాయర్ ను సిపిఐ ప్రతినిధి బృందం సందర్శించి పరిశీలించారు . ఈ పరిశీలనలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు,బాబా ఫక్రుద్దీన్,కార్యవర్గ సభ్యులు రఘురామమూర్తి నాయకులు ఎం.రమేష్ బాబు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు,మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి రజితమ్మ ఏఐఎస్ఎఫ్ నాయకులు వినోదు తదితరులు ఉన్నారు.



## కార్తీకమాసంలో మహానంది క్షేత్రంకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు పూర్తి

**భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లలో పాలు పంపిణీ**

**రద్దీని బట్టి అదనపు బస్సులు ఏర్పాటు**

**ఆలయ ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి...**

మహానంది అక్టోబర్ 30పల్లె వెలుగు న్యూస్ కార్తీకమాసంలో మహానంది క్షేత్రంకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు మహానంది దేవస్థానం ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం మహానంది దేవస్థానం కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ కార్తీక మాసం ముఖ్య రోజులలో ఉదయం 4.30 గంటలు నుంచి 8 గంటల వరకు క్యూలైన్లలో భక్తులకు పాలు వితరణ చేయడం జరుగుతుందన్నారు.ఆది, సోమవారాల్లో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిత్యాన్నదాన ప్రసాదం వితరణ ఉంటుందన్నారు.పోచ విశ్రాంతిభవనం భక్తుల విశ్రాంతి తీసుకోవడానికి నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు.భక్తులు నిద్రించడానికి చాపలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు శానిటేషన్ పరంగా 35 మంది వర్కర్లను




నియమించడం జరిగిందన్నారు. కార్తీకమాసంలో భక్తుల రద్దీని బట్టి పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ముఖ్యమైన రోజులలో తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సుపధ మండపాల దగ్గర ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరుగకుండా మహానంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.మహానంది ఎంపీడీవో ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ పరిసరాలలో తిరుగుతున్న పందులు,గాడిదలు నిరోధించుటకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.భక్తుల రద్దీనీ బట్టి అదనపు బస్సులు భక్తుల సౌకర్యం కోసం నడుపుతున్నట్లు నంద్యాల డిపో మేనేజర్ తెలిపారని అన్నారు.నిరంతరం విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ అధికారులు అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవో మధు,ఎంపీడీవో మహబూబ్ దౌలా,ఈవోఆర్డి నాగేంద్రుడు,విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రవన్ కుమార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుబ్బారావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


# నాగచైతన్య, శోభితాల పెళ్లికి తేదీ ఫిక్సయింది..



అక్కినేని కుటుంబంలో పెళ్లి బాజాలు మోగే సమయం ఆసన్నమైంది. ఇటీవల యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య, హీరోయిన్ శోభిత ధూళిపాళల నిశ్చితార్థం గ్రాండ్‌గా జరిగిన విషయం తెలిసిందే. నిశ్చితార్థం అయితే జరిగింది కానీ.. పెళ్లి ఎప్పుడు అనేది ఇంత వరకు క్లారిటీ లేదు. తాజాగా వారి పెళ్లి తేదీ ఖరారైనట్లుగా అక్కినేని ఫ్యామిలీ మెంబర్స్ తెలియజేశారు. నాగచైతన్య-శోభితాల పెళ్లి డిసెంబర్ 4న గ్రాండ్‌గా జరగబోతోంది. ఈ పెళ్లికి సంబంధించిన ఏర్పాట్లలో ఇరు కుటుంబాల సభ్యులు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇక పెళ్లి తేదీకి సంబంధించి ఇరు కుటుంబాల సభ్యులు మంచి ముహూర్తం చూసుకుని అధికారికంగా ప్రకటించనున్నారని సమాచారం.

అప్పట్లో విదేశాల్లో ఓ రెస్టారెంట్‌లో వెయిటర్‌కు నాగచైతన్య (%చీఝస్త్రు జష్ట్రుఝుఝఅఝు%) ఇచ్చిన ఫొటోలో శోభితా ధూళిపాళ కనిపించడంతో వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారన్న విషయం బయటపడింది. దానిపై ఎక్కడా ఇద్దరూ స్పందించలేదు. ఆ ఫొటో బయటకు వచ్చిన తర్వాత వారిద్దరిపై రకరకాలుగా వార్తలు వైరల్ అయ్యాయి. ఇలా వార్తలు నడుస్తున్న క్రమంలోనే వీరిద్దరూ ఫ్యామిలీ మెంబర్స్‌కి విషయం చెప్పి.. వారి ప్రేమను నిశ్చితార్థం వరకు తీసుకెళ్లారు. వారిద్దరికీ నిశ్చితార్థం జరిగిన విషయాన్ని స్వయంగా కింగ్ నాగార్జునే సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు. ఆగస్ట్ 8న చైతూ-శోభితల నిశ్చితార్థం కుటుంబ సభ్యుల, సన్నిహితుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.





నిశ్చితార్థం అనంతరం పెళ్లి ఎప్పుడనే దానిపై ఇరు కుటుంబాల వారు క్లారిటీ ఇవ్వలేదు. రీసెంట్‌గా శోభిత తన ఇన్‌స్టాగ్రమ్ వేదికగా షేర్ చేసిన ఫొటోలతో.. చైతూ-శోభిత పెళ్లి పనులు మొదలైనట్లుగా హింట్ అయితే వచ్చింది. 'గోధుమ రాయి పసుపు దంచటం.. ఇక ఆరంభమైంది' అంటూ పెళ్లికి సంబంధించిన సాంప్రదాయాలకు అనుగుణంగా మా పెళ్లి జరుగుతుందనేలా శోభిత ఫొటోలను షేర్ చేశారు. అప్పుడు కూడా పెళ్లి ఎప్పుడనేది శోభిత చెప్పలేదు. దీంతో నెటిజన్లు వారి పెళ్లి తేదీకి సంబంధించి వార్తలు వైరల్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో చైతూ-శోభితల పెళ్లి తేదీపై వస్తున్న వార్తలతో అక్కినేని ఫ్యామిలీ కూడా డిసెంబర్ 4న మ్యారేజ్ అన్నట్లుగా ధ్రువీకరించింది. దీంతో అక్కినేని అభిమానులు కాబోయే నూతన జంటకు శుభాకాంక్షలు చెప్పడం మొదలెట్టారు. అయితే పెళ్లి తేదీ అయితే తెలిసింది కానీ.. పెళ్లి ఎక్కడ? ఎలా చేయబోతున్నారనేది తెలియాలంటే మాత్రం అక్కినేని ఫ్యామిలీ నుండి అధికారిక ప్రకటన రావాల్సిందే.

# కావ్య థాపర్.. 'ఈ మాయ పేరేమిటో'

కావ్య.. తొమ్మిదో తరగతిలో ఉన్నపుడు వాళ్ళ అన్నయ్యతో కలిసి స్కూల్ కి వెళ్తుంటే రోడ్ పై జనాలు గుమిగూడటం చూసి ఆగిందట. అక్కడ ' కేవలం ఫోటో దిగితే చాలు.. రెండు వేలు ఇస్తాం' అని చెప్పారట. దీంతో కావ్య.. సరదాకి స్టిల్స్ ఇచ్చింది. నెక్స్ట్ డే మార్నింగ్ తన ఫ్రెండ్ కాల్ చేసి పేపర్‌లో నీ ఫోటో పడింది అని చెప్పేసరికి షాక్ అయ్యిందట. నెక్స్ట్ పెద్ద పద్ద నగరాల్లో తన హోర్డింగ్స్ కనపడేసరికి ఏడ్చేసిందట. ఇలా ఒకే రోజులో ఆమె సడెన్ సెలబ్రిటీ అయ్యారు. సాధారణంగా సినిమాల్లోకి వెళ్తానంటే ఇంట్లో వాళ్లు అభ్యంతరం చెబుతారు. కానీ కావ్య విషయంలో మాత్రం పూర్తి భిన్నం. తనని నటిగా చూడాలన్నది వాళ్ళ నాన్న కల. అందుకే గ్రాడ్యుయేషన్ పూర్తయిన వెంటనే నటనపై దృష్టి పెట్టిందట. ఈ క్రమంలోనే పతంజలి, మేక్ మై ట్రిప్.. ప్రకటనల్లో నటించే అవకాశం దక్కాయి. ప్రకటనల్లో చూసే 'ఈ మాయ పేరేమిటో' సినిమాకు ఎంపిక చేశారు. అలా తెలుగు సినిమాతో వెండితెరకు పరిచయమైంది.

'రంగస్థలం' సినిమా చూసి రామ్ చరణ్ కి పెద్ద ఫ్యాన్ అయిపోయింది కావ్య. అందులో చరణ్ యాక్టింగ్ అంటే పిచ్చి అని చెప్పింది. చరణ్ పక్కన నటించడానికి ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్న అంది. ఇక సెలబ్రిటీ క్రష్ విషయానికొస్తే.. తనదైన యాక్టింగ్, డాన్సులతో అందరి మతి పోగొట్టే జూనియర్ ఎన్టీయార్ అని చెప్పేసింది. అలాగే టాలీవుడ్‌లో ప్రతి హీరోకి ఒక స్పెషాలిటీ ఉంటుందని చెప్పుకొచ్చింది.

**క్యాస్టింగ్ కౌచ్**

కెరీర్ తొలినాళ్లలో క్యాస్టింగ్ కౌచ్ ఎదురుకుందట ఈ బ్యూటీ. ఒక యాడ్ అఫర్ కోసం ఆఫీస్ కి వెళ్తే.. నాలుగు ఆఫర్లు ఇస్తా కమిట్మెంట్ ఇస్తారా అని అడిగారట. దీంతో మొహం మీదే నో చెప్పేసి.. ఇలాంటి నాకు ఇష్టం ఉండదని బయటికి వచ్చేశారట.



**నాన్‌వెజ్‌కి 'నో'**

కావ్యకి కాస్త ఆధ్యాత్మిక చింతన ఎక్కువే.. రోజు గురూజీల ప్రవచనాలు వినడం అలవాటు. ఆ ప్రభావంతోనే నాన్ వెజ్ మానేశారట. "మనం తినేందుకు ఆ దేవుడు ఎన్నో ఇచ్చాడు. అలాంటప్పుడు ఒక ప్రాణిని చంపడం ఎందుకు? పౌల్ట్రీపారాల్లో జంతువుల ఉత్పత్తి కోసం రకరకాల ఇంజెక్షన్లు ఇచ్చి అమానవీయంగా ప్రవర్తించడాన్ని యూట్యూబ్ లో చూసి షాక్ అయ్యాను" అంటూ చెప్పుకొచ్చారు కావ్య. దీంతో ఆవేదనకు గురై ఇక నాన్ వెజ్ ముట్టొద్దని ఫిక్స్ అయ్యిందట. ఫిట్ నెస్ లో కఠిన నియమాలు పాటించే కావ్య పొద్దునే అలోవెరా, గీటోయ్ జ్యూస్ తాగుతారట. వెజిటేరియన్ కావడంతో కేవలం కాయగూరలు, ఆకుకూరలు మాత్రమే తీసుకుంటా జంక్ జోలికి అసలు వెళ్ళాదట. ఎటువంటి పరిస్థితులలోనైనా కనీసం 30 నిమిషాల వ్యాయామం తప్పనిసరి అంటుంది ఈ పంజాబీ బ్యూటీ.

# భూమిక అక్కగా చేసింది.. 'బ్రదర్' మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



ఎం.రాజేష్ దర్శకత్వలో తాను హీరోగా నటించిన 'బ్రదర్'. క్లీన్ అండ్ డీసెంట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ అని ఆ చిత్ర హీరో జయం రవి (%జీఝఝఎ ఝజఱ%) వెల్లడించారు. స్క్రీన్ సీన్ మీడియా ఎంటర్‌టైన్మెంట్ నిర్మాణంలో రూపొందిన ఈ చిత్రం దీపావళి పండుగను పురస్కరించుకుని ఈ నెల 31వ తేదీ విడుదల చేస్తున్నారు. ప్రియాంకా అరుళ్ మోహన్ (%ూతీఱఅఝఅఝ వీశ్ఝుఅ%) హీరోయిన్. ఇతర పాత్రల్లో భూమిక, నట్టి నటరాజ్, సుబ్రమణియన్, రావు రమేష్, అశ్వథ్ కుమార్, శరణ్య పొన్వణ్ణన్, సీత, సతీష్, కృష్ణన్, వీటీవీ గణేష్, ఎంఎస్ భాస్కర్, సురేష్ చక్రవర్తి తదితరులు నటించారు. చిత్రం విడుదలను పురస్కరించుకుని తాజాగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా జయం రవి మాట్లాడుతూ.. 'షూటింగ్ సమయంలో మేమంతా ఒక కుటుంబ సభ్యుల్లా కలిసిపోయాం. నిర్మాత సుందర్ ఎలాంటి లోటు లేకుండా చూసుకున్నారు. నా సినిమాలకు సంగీత దర్శకుడు హరీస్ జయరాజ్ ఎప్పుడూ మంచి హిట్ పాటలు ఇచ్చారు. ఇందులో నా అభిమానుల కోసం డ్యాన్స్ చేశాను. ఇప్పటికే 'మక్క మిషి' పాట హిట్ అయిందని, ఈ సినిమాలో అక్కా తమ్ముళ్ళ మధ్య ఓ ఎమోషనల్ సాంగ్ ఉందని రిలీజ్ తర్వాత ఆ పాట హిట్ లిస్టులో చేరుతుందన్నారు. ఈ సినిమాలో భూమిక నాకు అక్కగా నటించారు. వీటీవీ గణేష్ సినిమాలోనే కాదు సెట్స్‌లో ఉన్నా సందడే సందడి. ఈ సినిమాలో మరోకోణంలో ఆయన నటన ఉంటుంది. 'బ్రదర్' ప్రతి ఒక్కరూ చూసి ఎంజాయ్ చేయండి' అని అన్నారు.

దర్శకుడు ఎం.రాజేష్ మాట్లాడుతూ.. నేను డైరెక్షన్ చేసిన చిత్రం థియేటర్‌లో విడుదలై మూడేళ్ళు అయింది. 'ఈ దీపావళికి నేను దర్శకత్వం వహించిన చిత్రం విడుదల కావడం చాలా సంతోషంగా ఉంది. ఇందులో నటించిన ప్రతి ఒక్కరు తమ అత్యుత్తమ నటన కనబరిచారు. సినిమా చూసిన తర్వాత సెన్సార్ సభ్యులు ఒక్క కట్ కూడా చెప్పకుండా క్లీన్ సర్టిఫికెట్ ఇచ్చారు. ఇది ఎంతో సంతోషాన్ని, బలాన్ని




ఇచ్చింది' అన్నారు.



# ముంబై మకాం మార్చడంపై సూర్య క్లారిటీ

తమిళ హీరోలు సూర్య వివాదాలకు దూరంగా ఉంటారు. అన్నదమ్ములు ఇద్దరిపై రూమర్స్ కూడా ఏమీ ఉండవు. ఇటీవల సూర్య ముంబైకి మకాం మార్చారు. తన భార్య జ్యోతిక, పిల్లలతో అక్కడే ఉంటున్నాడు. దాంతో సూర్యపై కొత్త గాసిప్పు పుట్టుకొచ్చింది. సూర్యది ఉమ్మడి కుటుంబం. అందరూ కలిసిమెలసి ఉంటారు. అయితే ఇప్పుడు ఈ ఉమ్మడి కుటుంబంలో తగాదాలు వచ్చాయని, ఆస్తి పంపకాలు జరిగాయని, అందుకే సూర్య ముంబై వెళ్లిపోయాడన్న వార్తలు కొంతరకాలంగా చక్కర్లు కొడుతున్నాయి. వీటిపై సూర్య క్లారిటీ ఇచ్చాడు. కుటుంబం కోసం జ్యోతిక ఎన్నో వదులుకుందని ప్రశంసలు కురిపించారు.

"జ్యోతిక 18 ఏళ్ల వయసులో చెన్నైకు వచ్చింది. మా పెళ్లి అయిన తర్వాత అక్కడే ఉన్నాం. ఆమె నా కోసం, నా కుటుంబం కోసం ఎన్నో త్యాగాలు చేసింది. ముంబయిలోని తన స్నేహితులను, కెరీర్‌ను వదులుకుంది. తన జీవనశైలిని మార్చుకుంది. కొవిడ్ తర్వాత మార్పు అవసరం అనిపించింది. అందుకే ముంబయి షిఫ్ట్ అయ్యాం. ఇప్పుడు ఆమెకు ఎన్నో కొత్త అవకాశాలు వస్తున్నాయి. విభిన్నమైన ప్రాజెక్టులలో పనిచేస్తోంది. వైవిధ్యమైన సినిమాల్లో నటిస్తూ సవాళ్లను ఎదుర్కొంటోంది. నేను గొప్ప దర్శకులతో పని చేయాలనుకుంటే. తను మాత్రం ఎప్పుడూ కొత్త దర్శక, నిర్మాతలతో కలిసి వర్క్ చేయాలనుకుంటుంది. ఇటీవల ఆమె నటించిన 'శ్రీకాంత్', 'కాదల్ – ది కోర్' చిత్రాలు ఎంత చక్కని కథలతో తెరకెక్కాయో తెలిసిందే! మహిళలకు కూడా పని విషయంలో స్వాతంత్ర్యం ఉండాలని నేను భావిస్తాను. పురుషుల వలే వారికి కూడా సెలవులు, స్నేహాలు, సరదాలు అవసరం. ఇప్పుడు జ్యోతిక తన కుటుంబంతో, తన స్నేహితులతో స్పెండ్ చేస్తోంది. వృత్తిపరంగా బిజీగా ఉంది. నేను ముంబయిలో ఉన్న సమయంలో పూర్తిగా పనిని పక్కన పెట్టేస్తా. నెలలో 10 రోజులు ఫ్యామిలీకే కేటాయిస్తా" అని అన్నారు.



# సల్మాన్‌కి మళ్లీ బెదిరింపులు.. అసలు వదిలేలా లేరుగా



సల్మాన్ ఆప్త మిత్రుడు, ఎన్సీపీ నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్యానంతరం సల్మాన్ ఖాన్ కు బెదిరింపులు ఎక్కువై పోయాయి. రూ. 5 కోట్లు ఇస్తే సల్మాన్‌కి ప్రాణభిక్ష పెట్టి వదిలేస్తామని ముంబై ట్రాఫిక్ పోలీసులకు ఒక మెసేజ్ వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆ నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులుకు మరో ఛాలెంజ్ ఎదురైంది. తాజాగా రూ. 2 కోట్లిస్తే సల్మాన్ కి ప్రాణభిక్ష పెడతామని మరో మెసేజ్ వచ్చింది. దీంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. అలాగే కొందరిని అరెస్ట్ చేశారు. ఇంతకీ ఎం జరుగుతుందంటే..

బాబా సిద్ధిఖీ హత్యానంతరం బిష్ణోయ్ గ్యాంగ్ నెక్స్ట్ సల్మాన్ ఖాన్‌ని టార్గెట్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే పలువురు ఆకతాయిలు డబ్బును సంపాదించేందుకు సల్మాన్‌ని టార్గెట్ చేస్తూ.. పోలీసులకు ఫేక్ మెసేజులు పంపిస్తున్నారు. సున్నితమైన ఇష్యూ కావడంతో పోలీసులు కూడా సీరియస్‌గానే ఈ మెసేజ్ లను ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు. ఇటీవల రూ. 5 కోట్లు ఇస్తే వదిలేస్తాం అని వచ్చిన మెసేజ్ ని విచారణ జరిపిన పోలీసులు.. జంషెడ్‌పూర్‌లో కూరగాయల వ్యాపారం చేసే 24 ఏళ్ల యువకుడు ఈ మెసేజ్ చేసినట్లు నిర్ధారించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలి అనే ఉద్దేశంతో ఆ యువకుడు ఈ పనిచేసినట్లు తెలుస్తోంది. కాగా పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. తాజాగా రూ. 2 కోట్లు ఇయ్యాలని డిమాండ్ చేస్తూ మరో మెసేజ్ రావడంతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు.

ఈ నేపథ్యంలోనే ఉత్తరప్రదేశ్ నొయిడాకు చెందిన 20 ఏళ్ల యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. సల్మాన్ ఖాన్ తో పాటు బాబా సిద్ధిఖీ వారసుడు, ఎమ్మెల్యే జీషాన్ సిద్ధిఖీని చంపుతానని యువకుడు వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. మరోవైపు సల్మాన్ 'దబాంగ్ రీలోడెడ్' షో షూట్ కోసం దుబాయ్ వెళ్తున్నాడు. సల్మాన్ ఖాన్‌తో పాటు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, సోనాక్షి సిన్హా, సునీల్ గ్రోవర్, అస్తా గిల్, మనీష్ పాల్ కూడా ఈ వేడుకలో పాల్గొననున్నారు. డిసెంబర్ 7న ఈ షో ప్రారంభం కానుంది. దుబాయ్ హార్బర్‌లో ఈ షో జరగనుంది. ప్రస్తుతానికి ఈ షో టికెట్స్ సేల్ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. బెదిరింపుల మధ్యే సల్మాన్ షూటింగ్ కి హాజరవుతుండటంతో ఫ్యాన్స్ కలవరపడుతూనే మద్దతు తెలుపుతున్నారు.

# విమానం కూలి చనిపోయానన్నారు



బాలీవుడ్ నటి కాజోల్ కీలక పాత్ర పోషించిన చిత్రం 'దో పత్తి' శుక్రవారం నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలై మంచి టాక్ తెచ్చుకుంది. కృతిసనన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రమిది. ఇందులో ఆమె ద్విపాత్రాభినయం చేశారు. మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రానికి శశాంక చతుర్వేది దర్శకత్వం వహించారు. కవలలైన అక్కా చెల్లెళ్ల రహస్యాలను వెలికితీసే పోలీసు అధికారి పాత్రలో కాజోల్ నటించారు. 'బ్లూ బటర్ ఫ్లై ఫిల్మ్స్' పతాకం పై కృతి నిర్మించిన తొలి చిత్రమిది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా చిత్రబృందం తాజాగా 'ది కపిల్ శర్మ షో'లో సందడి చేసింది. ఈ సందర్భంగా కాజోల్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను చనిపోయినట్లు చాలా సందర్భాల్లో వార్తలు వచ్చాయని, వాటిని చూసి షాక్ అయ్యానని అన్నారు.

ఈ షోలో మీ గురించి మీరు చదివిన వింత వార్తలు ఏమైనా ఉన్నాయా? అని ప్రశ్నించగా.. "చాలా ఉన్నాయి. ఏకంగా నేను చనిపోయినట్లు వార్తలు రాశారు. వాటిని చూసి షాక్ అవ్వడం నా వంతు అయింది. ఒకటి కాదు రెండు కాదు చాలా సార్లు మీడియాలో ఇలా రాశారు.. దాదాపు ఐదేళ్లకొకసారి ఇలాంటివి వస్తుంటాయి. ఇంటర్నెట్ లేని రోజుల్లో గుర్తు తెలియని వ్యక్తి మా అమ్మకు ఫోన్ చేసి.. విమాన ప్రమాదంలో నేను చనిపోయానని ( %ఝుయశీశ్రీ జూశ్రీఝఅవ ఎతీఝంష్ట్రవస%)) చెప్పాడు. ఇంట్లోవాళ్లు కంగారుపడ్డారు. ఇటీవల యూట్యూబ్‌లో నేను మృతి చెందినట్లు వార్తలు కనిపించాయి. నా గురించి ఎలాంటి వార్తలు వచ్చాయి? ఎవరు ఎలా మాట్లాడుకుంటున్నారు? అని గూగుల్ చేయను. నాపై ఏదైనా సంచలన కథనాలు వస్తే స్నేహితులు నాకు పంపిస్తుంటారు. వాటిని చదివినప్పుడు ఇలా ఎలా రాస్తారు అనిపిస్తుంది" అని కాజోల్ తెలిపారు.

# 'మాస్ మహారాజా' 75వ టైటిల్ చూస్తే పూనకాలే

'మిస్టర్ బచ్చన్' సినిమా తర్వాత రవి తేజ సినిమాలో మైలురాయిగా తెరకెక్కనున్న 75 సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. ఇప్పటి వరకు రెండు సినిమాలకు స్క్రీన్ ప్లే అందించిన ఓ రైటర్ ఈ సినిమా కోసం దర్శకుడి అవతారమెత్తనున్నారు. ఇక టాలీవుడ్‌లో తన మ్యూజిక్ తో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న నేటి తరం మ్యూజిక్ డైరెక్టర్ ఈ సినిమాకి మ్యూజిక్ అందిస్తున్నాడు. మాస్ మహారాజా రవి తేజ పేరుకి తగ్గట్లే ఈ సినిమా టైటిల్ ప్రకంపనలు సృష్టిస్తుంది. ఇంతకీ ఆ మూవీ టైటిల్ ఏంటంటే..

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న మాస్ మహారాజా రవితేజ ప్రతిష్టాత్మక 75వ చిత్రానికి 'మాస్ జాతర' టైటిల్ ఖరారు అయ్యింది. తనదైన కామెడీ టైమింగ్, మాస్ యాటిట్యూడ్, విలక్షణ డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు మాస్ మహారాజా రవితేజ. స్వయంకృషితో స్టార్ గా ఎదిగిన రవితేజ, విభిన్న చిత్రాలతో దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. సామాన్య ప్రేక్షకులు తమని తాము చూసుకొని ఆనందించే తరహా పాత్రలతో 'మాస్ మహారాజా' అనే బిరుదును పొందారు. ఎన్నో ఘన విజయాలను ఖాతాలో వేసుకున్న మాస్ మహారాజా, ఎందరో అభిమానులను సంపాదించుకున్నారు. మూడు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో మైలురాళ్లను అందుకున్న రవితేజ, ఇప్పుడు 75వ సినిమా మైలురాయికి చేరుకున్నారు. తన ప్రతిష్టాత్మక 75వ చిత్రం కోసం తెలుగు సినీ పరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థలలో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు. రచయిత-దర్శకుడు భాను భోగవరపు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

